تجويد - تلغو

جمعية النجاة الخيرية
الكويت

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

# తజ్వీద్

## సులభ శైలిలో

## التجويد المُيسّر

الجزء الأول

HOTLINE 97266676









School Section Advanced Curriculum

لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

جمعية النجاة الخيرية

# తజ్వీద్

## సులభ శైలిలో

## التجويد الميسر

الجزء الأول

### మొదటి భాగం

### స్కూల్ విభాగం
### నూతన పాఠ్య ప్రణాళిక

All rights reserved. No part of this book may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopying, recording, or by any information storage and retrieval system, without written permission from the Publisher.

## రచన / కూర్పు : ముర్షిదా రజూఖ్

అధిపతి : అరబ్బేతరులకు అరబీ శిక్షణా విభాగం
ఇంగ్లీషు అకాడమి

## పర్యవేక్షణ: లతీఫా ఎన్. అల్ సయీద్

అధిపతి : స్కూల్ విభాగం
ఇస్లామ్ ప్రెజెంటేషన్ కమిటి
మహిళా విభాగం

## అనువాదం

సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ
షేక్ హబీబుర్రహ్మాన్ జామయీ

## మారియ రోజరియో తినమిసన్ (షైమా దిఅబ్ )

కార్యదర్శి : స్కూల్ విభాగం
ఇస్లామ్ ప్రెజెంటేషన్ కమిటి
మహిళా విభాగం

# ముందు మాట

సమస్త స్తోత్రాలు అల్లాహ్ కొరకే. ఇంకా సమస్త మానవాళికి కారుణ్యమూర్తిగా పంపబడిన దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పై శాంతి కురియుగాక! ఖుర్ఆన్ అల్లాహ్ వాక్కు. ఖుర్ఆన్ పఠనం ఓ ఆరాధన. దీని ద్వారా ఒక ముస్లిం చాలా తేలికగా అనంతమైన పుణ్య ఫలాల్ని సముపార్జించుకోగలడు.

ఖుర్ఆన్‌ను తజ్వీద్ నిబంధనలతో పారాయణం చేయటం ప్రతి పఠితునిపై తప్పనిసరి. కాబట్టి ముస్లింలు సరిఅయిన రీతిలో ఖుర్ఆన్ పారాయణం చేసేందుకు తజ్వీద్ నియమాలను పాటించటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి అక్షరాన్ని దాని నియమాలను, లక్షణాలను పాటిస్తూ సరిఅయిన ఉచ్చారణతో ఖుర్ఆన్ పారాయణం చేయడంలో పారాయణకర్తలు ప్రావీణ్యత సంపాదించాలన్నదే తజ్వీద్ శాస్త్ర ముఖ్యోద్దేశం.

తజ్వీద్ మొదటి భాగాన్ని సమర్పిస్తున్నందుకు ఐ.పి.సి స్కూల్ విభాగం సంతోషిస్తోంది. అరబీ మాతృభాష కాని ముస్లింలు, నవ ముస్లింలు వారి ఖుర్ఆన్ పారాయణాన్ని వృద్ధి చేసుకోవాలన్నదే ఈ పుస్తక సమర్పణ ముఖ్యోద్దేశం.

**“తజ్వీద్’ – సులభ శైలిలో”** అనే పుస్తకం ఒక మంచి ఆరంభం. తజ్వీద్ నేర్చుకునే వారికి ఈ పుస్తకం చక్కగా ఖుర్ఆన్ పారాయణం చేయడానికి దోహదకారి కాగలదని ఆశిస్తున్నాము.

ఇది ముస్లింలందరికీ మార్గదర్శకం కావాలని, ఇది మాకు శుభాశీస్సుగా మారాలని పరమ పవిత్రుడైన అల్లాహ్‌ను వేడుకుంటున్నాము.

స్కూల్ విభాగం
ఇస్లాం ప్రజెంటేషన్ కమిటి

## విషయ సూచిక

| | |
|---|---|
| **అత్ – తజ్వీద్** | 11 |
| అభ్యాసాలు -1 | 12 |
| ఖుర్ఆన్ పారాయణ ఉపోద్ఘాతం | 13 |
| అల్ ఇస్తిఆజహ్ | 13 |
| బస్మలహ్ | 13 |
| అభ్యాసాలు -2 | 15 |
| **'నూన్' మరియు 'మీమ్' నిబంధనలు** | 16 |
| అల్ గున్నహ్ | 16 |
| షద్దహ్‌తో నూన్, మీమ్ | 17 |
| అభ్యాసాలు -3 | 19 |
| నూన్ సాకినహ్ మరియు తన్వీన్‌ల నిబంధనలు | 20 |
| ఇజ్‌హార్ | 21 |
| ఇద్‌గామ్ | 22 |
| అభ్యాసాలు -4 | 24 |
| ఇఖ్‌లాబ్ | 26 |
| ఇఖ్‌ఫా | 26 |
| నూన్ సాకినహ్ మరియు తన్వీన్ నిబంధనలు (పట్టిక) | 28 |
| అభ్యాసాలు -5 | 29 |
| మీమ్ సాకినహ్ నిబంధనలు | 31 |
| ఇద్‌గామ్ షఫవి | 31 |

| | |
|---|---|
| ఇఖ్ఫా షఫవి | 31 |
| ఇజ్హార్ షఫవి | 32 |
| మీమ్ సాకినహ్ నిబంధనలు (పట్టిక) | 33 |
| అభ్యాసాలు -6 | 34 |
| **ఇద్గామ్‌లో వివిధ రకాలు** | 37 |
| ఇద్గామ్ ముతమాసిలైన్ | 37 |
| ఇద్గామ్ ముతజానిసైన్ | 38 |
| ఇద్గామ్ ముతఖారిబైన్ | 40 |
| అభ్యాసాలు -7 | 41 |
| ఇద్గామ్ లామ్ షమ్సియ్యహ్ మరియు ఇజ్హార్ లామ్ ఖమరియ్యహ్ | 43 |
| అభ్యాసాలు -8 | 44 |
| **అల్‌మద్** | 47 |
| మద్ అస్లీ తబీయి నిబంధనలు | 48 |
| అభ్యాసాలు -9 | 50 |
| మద్ ఫర్యీ | 51 |
| హమ్జా వలన వచ్చే మద్ | 51 |
| అభ్యాసాలు -10 | 52 |
| సుకూన్ వలన ఏర్పడే మద్ | 53 |
| అల్ మద్ (పట్టిక) | 56 |
| అభ్యాసాలు -11 | 57 |

# అత్ - తజ్వీద్

## తజ్వీద్ విద్య అంటే ఏమిటి?

తజ్వీద్  అనేది అత్యున్నతమైన విద్య. అదొక అమోఘమైన పఠనా ప్రక్రియ. ఎందుకంటే ఇది దివ్య ఖుర్ఆన్‌తో సంబంధం కలిగివుంది. ఖుర్ఆన్ గ్రంథం అల్లాహ్ శాశ్వత మహిమ. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)పై పవిత్ర ఖుర్ఆన్‌ను ఎలా అవతరించిందో అలానే పఠించడాన్ని తజ్వీద్ అంటారు. ప్రతి ముస్లిం దీనిని తప్పక నేర్చుకోవాలి. ఇంకా తమ పిల్లలకు కూడా నేర్పాలి. ఎందుకంటే తజ్వీద్‌తో ఖుర్ఆన్ పారాయణం ఫర్జ్ అయిన్ (తప్పనిసరి విధి). అంటే ఇది ప్రతి ముస్లింపై ఉన్న విధ్యుక్త ధర్మం.

**తజ్వీద్:** ప్రతి అక్షరాన్ని సరయిన ఉచ్చారణతో ప్రత్యేక లక్షణాలతో పారాయణం చేయటాన్నే తజ్వీద్ అంటారు.

## తజ్వీద్ విద్యకై పాటించవలసిన నియమాలు

తజ్వీద్ నియమాలను తెలుసుకొనుట ఫర్జ్–యె–కిఫాయ. ( فرض كفاية ) అంటే ముస్లిం సముదాయంలోని కొంతమందైనా దీన్ని అభ్యసించటం ధార్మిక ఫర్జ్. అయితే తజ్వీద్ విద్యననుసరించి ఖుర్ఆన్ పారాయణం చేయటం ఫర్జెఅయిన్ ( فرض عين ). అంటే దీని భావం వ్యక్తిగత స్థాయిలో ప్రతి ముస్లిం తప్పక నెరవేర్చాల్సిన బాధ్యత.

## అభ్యాసాలు 1

**1. క్రింద ఇవ్వబడిన పదాల ద్వారా ఆయా ఖాళీలలో తజ్‌వీద్ నిర్వచనాన్ని పూరించండి.**

**పారాయణం – లక్షణాలు – ఉచ్చారణ – సరిఅయిన పద్ధతి – నియమాలు**

తజ్‌వీద్ అంటే ఖుర్‌ఆన్‌ను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) పైన అవతరించిన విధంగా.......... ......................................................చేయటం.

ప్రతి అక్షరాన్ని సరయిన ...................తో ప్రత్యేక .................తో నియమాలు పాటిస్తూ పారాయణం చేయటాన్నే తజ్‌వీద్ అంటారు.

**2. క్రింద రెండు వాక్యాలు మాత్రమే సరయినవి ఇవ్వ బడ్డాయి. వాటిని మీరు గుర్తు పెట్టండి**

- తజ్‌వీద్ నియమాల ప్రకారం ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయటం ప్రతి ముస్లిం బాధ్యత కాదు. (          )
- ప్రవక్త ముహమ్మద్ (స) పై అవతరించిన రీతిలో ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయటాన్నే తజ్వీద్ అంటారు. (          )
- దివ్య ఖుర్‌ఆన్ అల్లాహ్ మహత్యం (          )
- తజ్‌వీద్ నియమాలను అభ్యసించటం ప్రతి ఒక్కరిపై  ఫర్జెఅయిన్. (          )

## ఖుర్ఆన్ పారాయణ ఉపోద్ఘాతం

దివ్య ఖుర్ఆన్ పారాయణానికి ముందు అల్లాహ్ ప్రీతిని, ప్రసన్నతను పొందటానికి మనం దీన్ని పారాయణం చేస్తున్నాం అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. సాధ్యమైనంతవరకు వుజూతో పారాయణం చేయటం అభిలషణీయం. దేహ పరిశుద్ధత, దుస్తుల పరిశుభ్రత, స్థల పరిశుభ్రతను పాటించాలి. ఖుర్ఆన్ పారాయణ సమయంలో మనిషి ఎంతో అణకువ తో, భక్తి ప్రపత్తులతో మెలగాలి.

## అల్ ఇస్తిఆజహ్ (الإستعاذة)

అల్ ఇస్తిఆజహ్ అంటే శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుండి అల్లాహ్ శరణును, రక్షణను వేడుకోవటం.
అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు :

قَالَ تَعَالَىٰ: ﴿ فَإِذَا قَرَأْتَ ٱلْقُرْءَانَ فَٱسْتَعِذْ بِٱللَّهِ مِنَ ٱلشَّيْطَٰنِ ٱلرَّجِيمِ ﴿٩٨﴾ ﴾ النحل

"నువ్వు ఖుర్ఆన్ పారాయణం (తిలావత్) ప్రారంభించినప్పుడు శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుండి అల్లాహ్ శరణు వేడుకో." (16 :98)
ఖుర్ఆన్ పారాయణం చేయాలనుకున్న వారు అవూజు బిల్లాహి మినష్ షైతానిరరజీమ్‌తో ప్రారంభించడం సున్నత్.

## అల్ బస్మలహ్ (البسملة)


దివ్య ఖుర్ఆన్‌లో ప్రతి సూరహ్ బస్మలహ్ بسم الله الر حمن الرحيم తో ప్రారంభమవుతుంది. అందువలన పారాయణకర్త సూరహ్ ప్రారంభించే ముందు దీన్ని (బస్మలహ్) చదవడం తప్పనిసరి (వాజిబ్).

آياتها ٨ سُورَةُ التِّينِ ترتيبها ٩٥

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

وَٱلتِّينِ وَٱلزَّيْتُونِ ﴿١﴾ وَطُورِ سِينِينَ ﴿٢﴾ وَهَٰذَا ٱلْبَلَدِ ٱلْأَمِينِ ﴿٣﴾
لَقَدْ خَلَقْنَا ٱلْإِنسَٰنَ فِىٓ أَحْسَنِ تَقْوِيمٍ ﴿٤﴾ ثُمَّ رَدَدْنَٰهُ أَسْفَلَ سَٰفِلِينَ
﴿٥﴾ إِلَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ فَلَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ﴿٦﴾
فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِٱلدِّينِ ﴿٧﴾ أَلَيْسَ ٱللَّهُ بِأَحْكَمِ ٱلْحَٰكِمِينَ ﴿٨﴾

సూరహ్ 'అత్ తౌబహ్' ( بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ) ప్రారంభంలో మాత్రం బస్మలహ్ ఉండదు.


سُورَةُ التَّوۡبَةِ
آياتها ١٢٩ ترتيبها ٩

بَرَآءَةٞ مِّنَ ٱللَّهِ وَرَسُولِهِۦٓ إِلَى ٱلَّذِينَ عَٰهَدتُّم مِّنَ ٱلۡمُشۡرِكِينَ ١
فَسِيحُواْ فِي ٱلۡأَرۡضِ أَرۡبَعَةَ أَشۡهُرٖ وَٱعۡلَمُوٓاْ أَنَّكُمۡ غَيۡرُ مُعۡجِزِي
ٱللَّهِ وَأَنَّ ٱللَّهَ مُخۡزِي ٱلۡكَٰفِرِينَ ٢ وَأَذَٰنٞ مِّنَ ٱللَّهِ وَرَسُولِهِۦٓ

అయితే సూరహ్ 'తౌబా'ను మధ్యలో నుంచి ప్రారంభించినట్లైతే 'బస్మలహ్' పఠించటం వాజిబ్ అయితే కాదుగానీ, జాయిజ్. అది పారాయణకర్త ఇష్టం.

## అభ్యాసాలు 2

**1. తజ్వీద్‌తో ఖుర్ఆన్ పారాయణ నియమ నిబంధనల ఆదేశాన్ని తెలుసుకోవడానికి పునరావృతం అయిన అక్షరాలను తొలగించి చూడండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ل | ي | ك | و | م |
| ص | ق | ا | ث | ه |
| ث | ج | م | ل | ك |
| ب | ه | ي | ق | ص |

ఆ ఆదేశం ....................................................................................................

**(2) క్రింది ఖాళీలను సరియైన నిబంధనలతో పూరించండి.**

(వాజిబ్ - సున్నత్ - జాయిజ్)

1. ఖుర్ఆన్ పారాయణానికి ముందు పఠించే أعوذ بالله من الشيطان الرجيم ఆదేశం

   ......................................................

2. ఒకవేళ మీరు సూరా మధ్యలో నుంచి ఖుర్ఆన్ పారాయణాన్ని మొదలెడితే బస్మలహ్ بسم الله الر حمن الرحيم పలకటం ..........................................

3. తౌబా సూరహ్ తప్ప ప్రతి సూరాకు ప్రారంభంలో బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بسم الله الر حمن الرحيم పలకటం ................................................

**(3) ఇస్తిఆజహ్‌ను, బస్మలహ్‌ను పూరించండి.**

أعوذ بالله ....................................................

بسم الله ....................................................

**ఉపాధ్యాయులకు గమనిక:**

విద్యార్థులకు ఇస్తిఆజహ్‌ను మరియు బస్మలహ్‌ను పఠించటంలో బాగా తర్ఫీదు ఇవ్వాలి.

- జవాబు: వాజిబ్ (తప్పనిసరి)

# “నూన్” మరియు “మీమ్” నిబంధనలు


## అల్ గున్నహ్

### అల్ గున్నహ్ అంటే ఏమిటి?

‘అల్ గున్నహ్’ అనేది ఒక సున్నితమైన శబ్దం. దీన్ని నాలుకను ఏ మాత్రం కదిలించకుండా ‘నాసిక’ ( الخيشوم ) మూలం నుంచి పలకాలి. గున్నహ్ రెండు అక్షరాల ప్రత్యేక లక్షణం – అవి: నూన్ మరియు మీమ్.


( ن ، م )

‘గున్నాహ్’ పై రెండు అక్షరాలకు వర్తిస్తుంది. అది నాసికా ద్వారం నుంచి వస్తుంది. ఎందుకంటే ఇలాంటి శబ్దం నోటి గుండా రాజాలదు.



‘ م ’ అక్షరాన్ని పలికేటప్పుడు రెండు పెదాలు మూసుకుపోవడం వల్ల నోటి నుండి రావాల్సిన శబ్దాన్ని రాకుండా చేస్తాయి.

శబ్దం బంధించబడే స్థలాన్ని గుర్తించండి



‘ ن ’ అక్షరాన్ని పలికేటప్పుడు నాలుక పైకి ఉండి మూసుకుపోవడం వల్ల నోటి నుండి రావాల్సిన శబ్దాన్ని రాకుండా చేస్తుంది.

**ఉపాధ్యాయులకు గమనిక:**
విద్యార్థులు ఈ రెండు అక్షరాలు బాగా అభ్యసించేలా చూడాలి.

## షద్దహ్‌తో కూడిన 'నూన్' 'మీమ్'

షద్దహ్‌తో నూన్ మరియు మీమ్ పలికినప్పుడు గున్నహ్‌ను చాలా స్పష్టంగా పలకడం అనివార్యం- వాజిబ్.
(మీమ్ ముషద్దదహ్ مّ - నూన్ ముషద్దదహ్ نّ )

ఈ స్థితిలో 'గున్నహ్' చాలా స్పష్టంగా ఉంటుంది. దీన్ని రెండు ఒత్తులకు సమానంగా పలకాలి. దీన్నే షద్దహ్‌తో కూడిన నూన్, మీమ్‌లపై 'గున్నహ్' గా పేర్కొంటారు.

**ఉదాహరణలు:**

﴿ إِنَّ ٱلْأَبْرَارَ لَفِى نَعِيمٍ ١٣ ﴾ الانفطار

﴿ عَمَّ يَتَسَآءَلُونَ ١ عَنِ ٱلنَّبَإِ ٱلْعَظِيمِ ٢ ﴾ النبأ

﴿ مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ ٦ ﴾ الناس

షద్దహ్‌తో కూడిన నూన్, మీమ్‌లను గుర్తించండి.

గున్నహ్ పలికేటప్పుడు మీరు ఒక కాగితం ముక్కను నాసిక ముందు ఉంచితే నాసిక ద్వారా గాలి రావడం గమనిస్తారు.



మీమ్ ముషద్దదహ్





నూన్ ముషద్దదహ్

**ఉపాధ్యాయులకు గమనిక:**

1) విద్యార్థులు పైన తెలిపిన ఈ అక్షరాలు ఏ స్థానాల్లో ఉన్నాయో గ్రహించాలి.
2) 'గున్నహ్'ను బాగా అభ్యసించాలి. ఈ అభ్యాసం నిమిత్తం ఒక కాగితం ముక్కను నాసిక ముందు ఉంచాలి. తద్వారా ముక్కు నుండి గాలి రావడాన్ని గమనిస్తారు.
3) మరిన్ని వివరాల కొరకు ఈ పుస్తకం చివర్లో ఉన్న సూరాలను పరిశీలించగలరు.

## సూరహ్ 'అన్ నాస్' : 114

### سُورَةُ النَّاسِ

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ١ مَلِكِ ٱلنَّاسِ ٢ إِلَٰهِ
ٱلنَّاسِ ٣ مِن شَرِّ ٱلْوَسْوَاسِ ٱلْخَنَّاسِ ٤ ٱلَّذِى
يُوَسْوِسُ فِى صُدُورِ ٱلنَّاسِ ٥
مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ ٦

షద్దహ్‌తో కూడిన నూన్,
మీమ్‌లను గుర్తించండి.

## సూరహ్ అత్ తకాసుర్ (102)


### سُورَةُ التَّكَاثُرِ

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ


أَلْهَىٰكُمُ ٱلتَّكَاثُرُ ١ حَتَّىٰ زُرْتُمُ ٱلْمَقَابِرَ ٢ كَلَّا سَوْفَ
تَعْلَمُونَ ٣ ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ٤ كَلَّا لَوْ تَعْلَمُونَ
عِلْمَ ٱلْيَقِينِ ٥ لَتَرَوُنَّ ٱلْجَحِيمَ ٦ ثُمَّ لَتَرَوُنَّهَا
عَيْنَ ٱلْيَقِينِ ٧ ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ ٱلنَّعِيمِ ٨

# అభ్యాసాలు 3

**1. గున్నహ్ చేసేటప్పుడు వచ్చే శబ్దాన్ని బట్టి ఆయా చిత్ర పటాలను అక్షరాలతో జతపరచండి.**



ن



م

**2. ఖాళీలను పూరించండి.**

నూన్ మరియు మీమ్ అక్షరం పలికేటప్పుడు 'గున్నహ్' నాసికా రంధ్రం ద్వారా వస్తుంది. ఎందుకంటే రెండు ..... .......................... మూసుకుపోతాయి. కారణం ఇలాంటి శబ్దం .....................................................

**3. క్రింద ఇవ్వబడిన వాటిని పూరించటానికి ఖుర్ఆన్ నుంచి కొన్ని ఉదాహరణలు పేర్కొనండి.**

(ఎ) షద్దహ్‌తో కూడిన 'నూన్' పై 'గున్నహ్' ఉదాహరణ ............................................................... .......
.....................................................................................................................................

(బి) షద్దహ్‌తో కూడిన 'మీమ్' పై 'గున్నహ్' ఉదాహరణ .........................................................
.....................................................................................................................................

# 'నూన్' సాకినహ్, తన్వీన్‌ల నిబంధనలు

### 'నూన్' సాకినహ్ అంటే ఏమిటి?

నూన్ సాకినహ్: ఎలాంటి ఒత్తులు లేకుండా ఉంటుంది. అంటే తలకట్టు-ఫత్హా, కొమ్ము-దమ్మహ్, గుడి-కస్రహ్ లేకుండా ఉంటుంది. ( نْ )

### 'తన్వీన్' అంటే ఏమిటి?

తన్వీన్ అంటే ఇది కేవలం పలుక బడుతుంది కానీ, వ్రాయబడదు. దీనికి గుర్తు ఏమిటంటే ( ـً ـٍ ـٌ ) ఇది నామవాచకం చివర్లో వస్తుంది.
ఉదాహరణ: بيتًا ، بيتٍ ، بيتٌ

'నూన్ సాకినహ్', 'తన్వీన్'లకు నాలుగు నియమాలున్నాయి.

| | | |
|---|---|---|
| ఇజ్‌హార్ | الإظهار | = స్పష్టత |
| ఇద్‌గామ్ | الإدغام | = కలపటం |
| ఇఖ్ఫా | الإخفاء | = దాచటం |
| ఇఖ్‌లాబ్ | الإقلاب | = మార్చటం |

# అల్ ఇజ్‌హార్

**ఇజ్‌హార్ అంటే స్పష్టత అని అర్థం.**

నూన్ సాకినహ్ లేదా తన్వీన్ తరువాతనే క్రింద తెలిపిన ఆరు అక్షరాల్లోని ఏదేని అక్షరం వస్తే అప్పుడు నూన్ సాకినహ్‌ను సాధారణంగా, గున్నహ్ లేకుండా పలుకడం జరుగుతుంది. ఇజ్హార్ అక్షరాలు ఇవి:

( أ , ه , ع , ح , غ , خ )

ఖుర్‌ఆన్ గ్రంథంలో నూన్ పై సుకూన్ ఉండటం అనేది ఇజ్హార్ ఆదేశాన్ని కలిగి ఉంటుంది. అలాగే ఇజ్హార్‌గా పలుకబడే తన్వీన్ ఇలా ఉంటుంది: ( ـًـ ـٍـ ـٌـ )

ఇజ్హార్ అక్షరాలు వాక్యంలోని పద ప్రారంభంలో ఎరుపు రంగులో ఇవ్వబడ్డాయి.

أخي هاك علما حازه غير خاسر

ఉదా :

﴿ صِرَٰطَ ٱلَّذِينَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ ٱلۡمَغۡضُوبِ عَلَيۡهِمۡ وَلَا ٱلضَّآلِّينَ ٧ ﴾ الفاتحة

﴿ وَمَا لِأَحَدٍ عِندَهُۥ مِن نِّعۡمَةٖ تُجۡزَىٰٓ ١٩ ﴾ الليل

'ఇజ్‌హార్' స్థితిలో 'నూన్' అక్షరంపై సుకూన్ ...ْ... వస్తుంది.

ఉదా :

﴿ خَلَقَ ٱلۡإِنسَٰنَ مِنۡ عَلَقٍ ٢ ﴾ العلق

﴿ فَصَلِّ لِرَبِّكَ وَٱنۡحَرۡ ٢ ﴾ الكوثر

'తన్‌వీన్' సాధారణంగా వస్తుంది.

ఉదా :

﴿ سَلَٰمٌ هِيَ حَتَّىٰ مَطۡلَعِ ٱلۡفَجۡرِ ٥ ﴾ القدر

﴿ فَبَشِّرۡهُم بِعَذَابٍ أَلِيمٍ ٢٤ ﴾ الانشقاق

﴿ فَمَن يَعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ خَيۡرٗا يَرَهُۥ ٧ وَمَن يَعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٖ شَرّٗا يَرَهُۥ ٨ ﴾ الزلزلة

**ఉపాధ్యాయులకు గమనిక:**
విద్యార్థులు తమ పుస్తకాల్లోని 'ఇజ్‌హార్' స్థానాన్ని గమనించి గుర్తించాలి. అధిక సమాచారం కోసం ఉపాధ్యాయుల్ని సంప్రదించడం, పుస్తకం చివర్లో ఇచ్చిన సూరాలను పరిశీలించడం చేయాలి.

'ఇజ్‌హార్' స్థానం
ఎక్కడుందో గుర్తు పట్టండి.

# అల్ ఇద్‌గామ్

'ఇద్‌గామ్' అంటే కలపటం మరియు దూర్చడం అని అర్థం.
క్రింద పేర్కొన్న ఆరు అక్షరాల్లో ఏదైనా నూన్ (نْ) సాకిన్ లేదా 'తన్‌వీన్' ( ــً ــٍ ــٌ ) తర్వాత వచ్చినట్లైతే 'నూన్'ను ఆ అక్షరంతో కలపడం జరుగుతుంది.. 'ఇద్‌గామ్' సంకేతం ఖుర్‌ఆన్‌లో నూన్‌పై సుకూన్ ఉండదు. ఇక 'తన్‌వీన్'ను ఇద్‌గామ్ చేసే స్థితిలో ఒక ఒత్తు ప్రక్కనే కాస్త ప్రక్కకు జరిగి మరో ఒత్తు వస్తుంది.

هُمَزَةٍ

**ఇద్‌గామ్ అక్షరాలు ఇవి:**

( ي ، ر ، م ، ل ، و ، ن )

వాటిని ఒకే పదంలో ఇలా తెలుపటం జరిగింది. (يرملون)

ఉదా :

﴿ فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُۥ ۝٧ وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُۥ ۝٨ ﴾ الزلزلة

﴿ رَسُولٌ مِّنَ ٱللَّهِ يَتْلُوا۟ صُحُفًا مُّطَهَّرَةً ۝٢ ﴾ البينة

'ఇద్‌గామ్' స్థానాన్ని గుర్తించండి

**'ఇద్‌గామ్' అనేది రెండు పదాల నడుమ వస్తుంది. ఒక పదంలో రానే రాదు. ఇద్‌గామ్ రెండు రకాలు:**

**1) గున్నహ్ రహిత ఇద్‌గామ్:** 'నూన్' మరియు 'తన్‌వీన్' (ل) 'లామ్' మరియు (ر) 'రా'తో వచ్చినప్పుడు గున్నహ్ లేకుండా సంపూర్ణ స్థాయిలో కలిసిపోతుంది.

ఉదా :

﴿ وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةٍ ۝١ ﴾ الهمزة

﴿ فَعَّالٌ لِّمَا يُرِيدُ ۝١٦ ﴾ البروج:

﴿ وَمَا هُوَ بِقَوْلِ شَيْطَٰنٍ رَّجِيمٍ ۝٢٥ ﴾ التكوير

గున్నహ్ లేని 'ఇద్‌గామ్' స్థానాన్ని గుర్తు పట్టండి.

**2) గున్నహ్ సహిత ఇద్గామ్:** 'నూన్' మరియు 'తన్వీన్' గున్నహ్ సహితంగా తర్వాతి అక్షరాలతో కలపబడుతుంది.

ఆ అక్షరాలు ఇవి: ( ي ن م و )

వాటిని ఒకే పదంలో ఇలా తెలుపటం జరిగింది. (ينمو)

﴿ تَبَّتْ يَدَآ أَبِي لَهَبٍ وَتَبَّ ۝١ ﴾ المسد

﴿ فَمَا لَهُۥ مِن قُوَّةٍ وَلَا نَاصِرٍ ۝١٠ ﴾ الطارق

﴿ فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَسِيرًا ۝٨ ﴾ الانشقاق

'గున్నాహ్' తో కూడిన ఇద్గామ్‌ను గుర్తు పట్టండి

**ముఖ్యమయిన ప్రశ్న:**
నూన్ సాకినహ్ మరియు ఇద్గామ్ అక్షరాలు ఒకే పదంలో వచ్చినట్లయితే ఏమవుతుంది?
ఇలాంటి స్థితిలో 'గున్నాహ్' లేకుండానే 'నూన్' అక్షరాన్ని పూర్తిగా, స్పష్టంగా చదవడం జరుగుతుంది. దాని ఆదేశం ఇజ్‌హార్ ముత్‌లఖ్. వీటి ఉపమానం దివ్య ఖుర్‌ఆన్‌లో నాలుగు పదాల్లో మాత్రమే వచ్చింది. అవి:

**ఉదాహరణకు :**

صنوان ، الدنيا ، بنيان ، قنوان

﴿ صِنْوَانٌ وَغَيْرُ صِنْوَانٍ يُسْقَىٰ بِمَآءٍ وَاحِدٍ وَنُفَضِّلُ بَعْضَهَا عَلَىٰ بَعْضٍ فِى ٱلْأُكُلِ ۚ إِنَّ فِى ذَٰلِكَ لَآيَٰتٍ لِّقَوْمٍ يَعْقِلُونَ ۝٤ ﴾ الرعد

﴿ رَبَّنَآ ءَاتِنَا فِى ٱلدُّنْيَا حَسَنَةً وَفِى ٱلْءَاخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ ٱلنَّارِ ۝٢٠١ ﴾ البقرة

﴿ صَفًّا كَأَنَّهُم بُنْيَٰنٌ مَّرْصُوصٌ ۝٤ ﴾ الصف

﴿ وَمِنَ ٱلنَّخْلِ مِن طَلْعِهَا قِنْوَانٌ دَانِيَةٌ ۝٩٩ ﴾ الأنعام

**ఉపాధ్యాయులకు గమనిక :**
విద్యార్థులు 'ఇద్గామ్' స్థానాన్ని గుర్తించి, దానిని ఉపాధ్యాయులతో సమీక్షించుకోవాలి.

## అభ్యాసాలు 4

**1. రంగులు అద్దండి:**

'ఇజ్‌హార్' అక్షరాలను ఎర్ర రంగుతో

'ఇద్‌గామ్' అక్షరాలను నీలి (బ్లూ) రంగుతో

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

**2. ఒప్పు / తప్పు:**

1- 'తన్‌వీన్' తరువాత 'వావ్' వస్తే దాని ఆదేశం గున్నహ్‌తో కూడిన ఇద్‌గామ్. ( )
2- 'నూన్ సాకినహ్' తరువాత 'హా' వస్తే దాని ఆదేశం 'ఇజ్‌హార్'. ( )
3- 'తన్‌వీన్' తరువాత 'లామ్' వస్తే దాని ఆదేశం 'గున్నహ్'తో 'ఇద్‌గామ్'. ( )

### 3. సరియైన జవాబులు వ్రాయండి.

'నూన్ సాకినహ్' లేదా 'తన్‌వీన్'ల క్రింద గీత పెట్టి ఆ తర్వాత ఆయత్‌లో వచ్చిన నిబంధన రకాన్ని పేర్కొనండి.

1- ﴿ رَسُولٌ مِّنَ ٱللَّهِ يَتْلُوا۟ صُحُفًا مُّطَهَّرَةً ﴿٢﴾ ﴾ البينة

(ఇజ్‌హార్ - ఇద్‌గామ్‌తో కూడిన గున్నహ్ - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

2- ﴿ وَلَمْ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدٌۢ ﴿٤﴾ ﴾ الإخلاص

(ఇజ్‌హార్ - గున్నహ్‌తో కూడిన ఇద్‌గామ్ - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

3- ﴿ وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ﴿٨﴾ ﴾ الغاشية

(ఇజ్‌హార్ - గున్నహ్‌తో కూడిన ఇద్‌గామ్ - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

4- ﴿ فَصَلِّ لِرَبِّكَ وَٱنْحَرْ ﴿٢﴾ ﴾ الكوثر

(ఇజ్‌హార్ - ఇద్‌గామ్ గున్నహ్‌తో పాటు - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

5- ﴿ فَجَعَلَهُۥ غُثَآءً أَحْوَىٰ ﴿٥﴾ ﴾ الأعلى

(ఇజ్‌హార్ - గున్నహ్‌తో కూడిన ఇద్‌గామ్ - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

6- ﴿ وَتَأْكُلُونَ ٱلتُّرَاثَ أَكْلًا لَّمًّا ﴿١٩﴾ ﴾ الفجر

(ఇజ్‌హార్ - గున్నహ్‌తో కూడిన ఇద్‌గామ్ - గున్నహ్ లేకుండా ఇద్‌గామ్)

**ఉపాధ్యాయులకు సూచన:**
పైన వచ్చిన నిబంధన రకాలను విద్యార్థులే గుర్తించాలి. ఉపాధ్యాయులు చెప్పకూడదు.

## అల్ ఇఖ్‌లాబ్

**ఇఖ్‌లాబ్:** అంటే మార్పు చెందటం అని అర్థం. అంటే నూన్ సాకినహ్ ఇంకా తన్‌వీన్‌ను మీమ్ (م) తో మార్పు చేయటం. ఇది నూన్ సాకినహ్ లేదా తన్‌వీన్ తరువాత 'బ' (ب) అక్షరం వచ్చినప్పుడు జరుగుతుంది. దివ్య ఖుర్‌ఆన్‌లో మీమ్ 'నూన్' పై ఇఖ్లాబ్ సంకేతంగా వ్రాయబడుతుంది. – ఈ స్థితిలో మీమ్ ఇఖ్ఫా ఆదేశాన్ని కలిగి ఉంటుంది. దాన్ని గున్నహ్‌తో పలకడం తప్పనిసరి – వాజిబ్.

ఉదాహరణ:

﴿ وَأَمَّا مَنۢ بَخِلَ وَٱسۡتَغۡنَىٰ ٨ ﴾ الليل

﴿ إِذِ ٱنۢبَعَثَ أَشۡقَىٰهَا ١٢ ﴾ الشمس

﴿ فَأَنۢبَتۡنَا فِيهَا حَبّٗا ٢٧ ﴾ عبس

ఇఖ్‌లాబ్ స్థానాన్ని గుర్తించండి

## అల్ ఇఖ్‌ఫా

**ఇఖ్‌ఫా:** అంటే దాచటం లేదా కప్పడం అని అర్థం. ఇజ్‌హార్, ఇద్‌గామ్ లేక ఇఖ్‌లాబ్ నిబంధనల్లోలో చేరని 15 అక్షరాలు 'ఇఖ్‌ఫా' అక్షరాలు అనబడతాయి.
అవి:

(ت، ث، ج، د، ذ، ز، س، ش، ص، ض، ط، ظ، ف، ق، ك)

క్రింద పేర్కొన్న కవితలో ఇఖ్‌ఫా అక్షరాలు ప్రతి పదం మొదట్లో 'ఎర్ర' రంగులో ఉన్నాయి.

صف ذا ثنا كم جاد شخص قد سما دم طيبا زد في تقى ضع ظالما

ఇఖ్‌ఫా అంటే నూన్ మరియు తన్‌వీన్‌లను అటు ఇజ్‌హార్ ఇటు ఇద్‌గామ్‌లా కాక మధ్యే విధానంలో గున్నహ్ సహితంగా పలకడం. ఇఖ్‌ఫాలో నూన్ కలపబడదు. దాని తర్వాతి అక్షరంతో ఇమిడి పోతుంది. ఇద్‌గామ్ అక్షరాల్లాగా ఇఖ్‌ఫా అక్షరాల్ని వత్తి పలకటం జరగదు. ఇఖ్ఫాకి సంబంధించిన సరయిన ఉచ్చారణ నాలుకను నూన్ తరువాత వచ్చే పదాన్ని ఉచ్చరించేందుకు సిద్ధంగా ఉంచి, రెండు ఒత్తులకు సమానంగా గున్నహ్‌తోపాటు పలకడం ద్వారా సాధ్యమవుతుంది. – ఈ స్థితిలో నాలుక చివరి భాగం నోరు లోపలి పై భాగాన్ని అంటకూడదు. లేకుంటే 'నూన్' శబ్దం వస్తుంది.

ఉదాహరణ:

﴿ وَلَآ أَنتُمۡ عَٰبِدُونَ مَآ أَعۡبُدُ ٣ ﴾ الكافرون

﴿ سَيَصۡلَىٰ نَارٗا ذَاتَ لَهَبٖ ٣ ﴾ المسد

﴿ تَرۡمِيهِم بِحِجَارَةٖ مِّن سِجِّيلٖ ٤ ﴾ الفيل

﴿ كَلَّآ إِذَا دُكَّتِ ٱلۡأَرۡضُ دَكّٗا دَكّٗا ٢١ ﴾ الفجر

﴿ قَدۡ أَفۡلَحَ مَن زَكَّىٰهَا ٩ ﴾ الشمس

ఇఖ్ఫా స్థానాన్ని గుర్తించండి

﴿ مِن شَرِّ مَا خَلَقَ ٢ ﴾ الفلق

﴿ ٱلَّذِيٓ أَطۡعَمَهُم مِّن جُوعٖ وَءَامَنَهُم مِّنۡ خَوۡفِۭ ٤ ﴾ قريش

﴿ ٱلَّذِينَ هُمۡ عَن صَلَاتِهِمۡ سَاهُونَ ٥ ﴾ الماعون

﴿ وَتَكُونُ ٱلۡجِبَالُ كَٱلۡعِهۡنِ ٱلۡمَنفُوشِ ٥ ﴾ القارعة

﴿ تَنَزَّلُ ٱلۡمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ فِيهَا بِإِذۡنِ رَبِّهِم مِّن كُلِّ أَمۡرٖ ٤ ﴾ القدر

﴿ فِيهَا كُتُبٞ قَيِّمَةٞ ٣ ﴾ البينة

﴿ فَلۡيَنظُرِ ٱلۡإِنسَٰنُ مِمَّ خُلِقَ ٥ ﴾ الطارق

﴿ لَتَرۡكَبُنَّ طَبَقًا عَن طَبَقٖ ١٩ ﴾ الانشقاق

# నూన్ సాకినహ్, తన్వీన్ నిబంధనలు

| నిబంధన పేరు | ఇజ్‌హార్ | ఇద్‌గామ్ | ఇఖ్‌లాబ్ | ఇఖ్‌ఫా |
|---|---|---|---|---|
| నిర్వచనం | బయాన్, అంటే గున్నహ్ లేకుండా నూన్ అక్షరాన్ని స్పష్టంగా పలకటం | ఒకదాన్ని మరో దానితో కలపటం. ఒక అక్షరాన్ని తరువాత వచ్చే అక్షరంతో కలపటం. అలా అది తర్వాతి అక్షర ఉచ్చారణ కలిగి ఉండి, వత్తి పలకబడుతుంది. | నూన్ సాకినహ్, తన్వీన్‌ను మీమ్‌తో మార్చటం- ఇఖ్ఫా ఆదేశాన్ని మీమ్‌కి వర్తింపజేస్తూ. | దాచటం-నూన్‌ను అటు ఇజ్‌హార్, ఇటు ఇద్‌గామ్‌లా కాకుండా మధ్యే విధానంలో పలకడం జరుగుతుంది. |
| అక్షరాలు | (أ ه ع ح غ خ) | గున్నహ్ రహిత ఇద్‌గామ్<br>(ل) (ر)<br>గున్నహ్ సహిత ఇద్‌గామ్<br>ينمو | ب | (ت, ث, ج, د, ذ, ز, س, ش, ص, ض, ط, ظ, ف, ق, ي) |
| ఉదాహరణలు | ఒక పదంలో:<br>ينهون – منخنقة<br>రెండు పదాలలో:<br>من هاد- من حيث<br>తన్వీన్‌లో<br>كفوا أحد | కేవలం రెండు పదాల్లో:<br>గున్నాహ్ లేకుండా<br>من لدن- غفور رحيم<br>గున్నాహ్‌తో పాటు<br>من ورائهم | ఒక పదంలో:<br>الأنبياء<br>రెండు పదాల్లో:<br>سميع بصير<br>من بعد | ఒక పదంలో:<br>فانصب _انت _ انثى<br>రెండు పదాల్లో:<br>عملا صالحا |

## అభ్యాసాలు 5

**1. రంగులు అద్దండి:**

ఇఖ్‌లాబ్ అక్షరాన్ని – ఆకు పచ్చ రంగు
ఇఖ్‌ఫా అక్షరాన్ని – జఫరాన్
ఇద్‌గామ్ అక్షరాన్ని – ఎరుపు
ఇజ్‌హార్ అక్షరాన్ని – నీలి రంగు

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

**2. తజ్వీద్ నిబంధన అంకెను సరయిన అర్థానికి ముందు పెట్టండి:**

| | | |
|---|---|---|
| 1 – ఇఖ్‌ఫా | الإخفاء | మార్పు చేయటం |
| 2 – ఇజ్‌హార్ | الإظهار | దాచటం |
| 3 – ఇఖ్‌లాబ్ | الإقلاب | స్పష్టంగా పలకటం |
| 4 – ఇద్‌గామ్ | الإدغام | కలపటం |

3. సరియైన జవాబును గుర్తించి వృత్తాకారంలో గీత పెట్టండి ఆ తర్వాత నూన్ సాకినహ్ లేదా తన్వీన్ల క్రింద గీత గీసి ఆనక ఆయత్‌లో వచ్చిన నిబంధన స్థానాన్ని పేర్కొనండి.

1- ﴿ وَوَضَعۡنَا عَنكَ وِزۡرَكَ ﴾ الشرح

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

2- ﴿ وَأَمَّا مَنۡ خَفَّتۡ مَوَٰزِينُهُۥ ﴾ القارعة

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

3- ﴿ فَإِذَا فَرَغۡتَ فَٱنصَبۡ ﴾ الشرح

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

4- ﴿ تَبَّتۡ يَدَآ أَبِي لَهَبٖ وَتَبَّ ﴾ المسد

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

5- ﴿ كَلَّاۖ لَيُنۢبَذَنَّ فِي ٱلۡحُطَمَةِ ﴾ الهمزة

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

6- ﴿ كَلَّا لَئِن لَّمۡ يَنتَهِ لَنَسۡفَعَۢا بِٱلنَّاصِيَةِ ﴾ العلق

(ఇఖ్ఫా - ఇద్గామ్ గున్నహ్‌తో - గున్నహ్ లేకుండా ఇద్గామ్ - ఇఖ్లాబ్ - ఇజ్‌హార్)

4. క్రింది నిబంధలు వర్తించే కొన్ని ఉదాహరణలను ఖుర్ఆన్ నుంచి ఇవ్వండి.

అ) ఇఖ్ఫా ....................................................................................................

ఆ) ఇద్గామ్ గున్నహ్‌తో ....................................................................................

ఇ) గున్నహ్ లేకుండా ఇద్గామ్ ...........................................................................

ఈ) ఇఖ్లాబ్ ..................................................................................................

ఉ) ఇజ్‌హార్ ..................................................................................................

## మీమ్ సాకినహ్ నిబంధనలు

**మీమ్ సాకినహ్ నిర్వచనం:**
మీమ్ సాకినహ్ ఎటువంటి ఒత్తు లేకుండా ఉంటుంది. ఎడతెరిపి లేకుండా పఠిస్తున్నప్పుడు గాని, లేక ఆగిపోయినప్పుడు గాని దీనిపై సుకూన్ స్థిరంగా ఉంటుంది.
రెండు పెదవుల ద్వారా ఉచ్చరించబడే అక్షరాల్లో 'మీమ్' (م) చేరి ఉంది. ఈ కారణంగా మీమ్ సాకినహ్ నిబంధనలన్నింటిని షఫవియ్యహ్ (పెదాలతో ఉచ్చరించ బడేవి) అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ మీమ్ సాకినహ్‌కు మూడు నిబంధనలున్నాయి.

### 1. ఇద్‌గామ్ షఫవి

మీమ్ సాకినహ్ తర్వాత మరో మీమ్ వచ్చినప్పుడు రెండవ దానితో కలిపి వత్తి పలకటం జరుగుతుంది. రెండు ఒత్తులకు సమానంగా గున్నహ్‌ను పలకటం తప్పనిసరి – వాజిబ్. ఆ సందర్భంలో పెదవులు మూయబడి ఉంటాయి. దీన్ని ఇద్‌గామ్ అల్ ముతమాసిలైన్ – ఒకే తరహా అక్షర కలయిక అంటారు. దీని కొరకు పేజీ 37ను చూడండి.

ఉదా :

ఇద్‌గామ్ షఫవీ ఉన్న చోటును గుర్తించండి.

﴿ فَقَالُوٓاْ إِنَّآ إِلَيۡكُم مُّرۡسَلُونَ ١٤ ﴾ يس

﴿ ٱلَّذِيٓ أَطۡعَمَهُم مِّن جُوعٖ وَءَامَنَهُم مِّنۡ خَوۡفِۭ ٤ ﴾ قريش

﴿ فِي قُلُوبِهِم مَّرَضٞ ١٠ ﴾ البقرة

### 2. ఇఖ్ఫా షఫవి

ఒకవేళ (م) మీమ్ సాకినహ్ తర్వాత 'బ' అక్షరం వచ్చినట్లైతే 'మీమ్'ను ఇఖ్ఫా చేసి గున్నహ్‌తో పలకడం తప్పసరి – వాజిబ్. ఈ స్థితిలో పెదాలు కాసింత తెరవబడి ఉండాలి – 'మీమ్' పూర్తి స్థాయి ఉచ్చారణ రాకుండా ఉండడానికి.

ఉదా :

ఇఖ్ఫా షఫవి స్థానాన్ని గుర్తించండి.

تَرۡمِيهِم بِحِجَارَةٖ مِّن سِجِّيلٖ [105 : 4]

إِنَّ رَبَّهُم بِهِمۡ يَوۡمَئِذٖ لَّخَبِيرُۢ [100 : 11]

**ఉపాధ్యాయులకు గమనిక :**
విద్యార్థులు 'మీమ్ సాకినహ్' స్థానాలన్నింటినీ గుర్తించాలి. ఆపై వాటిని గుండ్రంగా చుట్టాలి. ఆనక ఉపాధ్యాయులు వాటిని పరిశీలించాలి.

## 3. ఇజ్హార్ షఫవి

మీమ్ సాకినహ్ తర్వాత **'బ'** లేక **'మీమ్'** అక్షరాలు తప్ప వేరితర అక్షరాలు వచ్చినట్లైతే దాని ఆదేశం ఇజ్హార్‌గా ఉంటుంది. అంటే మీమ్ సాకినహ్‌ను స్పష్టంగా తర్వాతి అక్షరంతో కలపకుండా, గున్నహ్ లేకుండా పలకాలి. మీమ్ సాకినహ్ తర్వాత **'ఫ'** (ف) లేదా **'వావ్'** (و) అక్షరాలు వచ్చినప్పుడు ఇజ్హార్ మరింత స్పష్టంగా ఉండాలి. ఎందుకంటే ఇవి రెండూ **'మీమ్'** స్థానానికి దగ్గరగా పలకబడతాయి. **'బ'** అక్షరం నుంచి ప్రత్యేకంగా విడదీసి పలకాలి. అలా పలకకపోతే "ఇఖ్ఫా' కు దారి తీస్తుంది.

ఉదా :

وَأَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا أَبَابِيلَ ﴿٣﴾ الفيل

لَكُمْ دِينُكُمْ وَلِيَ دِينِ ﴿٦﴾ الكافرون

﴿أَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ﴿١﴾﴾ الشرح

﴿أَلَمْ يَجِدْكَ يَتِيمًا فَآوَىٰ ﴿٦﴾﴾ الضحى

﴿إِنَّ سَعْيَكُمْ لَشَتَّىٰ ﴿٤﴾﴾ الليل

﴿أَلَمْ نَجْعَل لَّهُ عَيْنَيْنِ ﴿٨﴾﴾ البلد

﴿إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ﴿٦﴾﴾ التين

﴿فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍ ﴿٥﴾﴾ الفيل

﴿الَّذِينَ هُمْ عَن صَلَاتِهِمْ سَاهُونَ ﴿٥﴾﴾ الماعون

﴿كَأَنَّهُمْ حُمُرٌ مُّسْتَنفِرَةٌ ﴿٥٠﴾﴾ المدثر

﴿قَالَ يَا قَوْمِ إِنِّي لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٢﴾﴾ نوح

﴿تَكَادُ تَمَيَّزُ مِنَ الْغَيْظِ ۖ كُلَّمَا أُلْقِيَ فِيهَا فَوْجٌ سَأَلَهُمْ خَزَنَتُهَا أَلَمْ يَأْتِكُمْ نَذِيرٌ ﴿٨﴾﴾ الملك

﴿أَمْ تَسْأَلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ مُّثْقَلُونَ ﴿٤٠﴾﴾ الطور

ఇజ్హార్ షఫవి
స్థానాన్ని గుర్తించండి

# మీమ్ సాకినహ్ నిబంధనలు

| నిబంధన పేరు | ఇద్గామ్ షఫవి | ఇఖ్ఫా షఫవి | ఇజ్హార్ షఫవి |
| --- | --- | --- | --- |
| నిర్వచనం | ఒక వస్తువును మరో వస్తువులో మమేకం చేయడం. – మీమ్ సాకినహ్ తర్వాత మరో మీమ్‌తో దీన్ని కలపడం జరుగుతుంది. రెండవ మీమ్‌పై షద్దహ్ వస్తుంది. దీన్నే 'ఇద్గామ్ ముతమాసిలైన్' అని కూడా అంటారు. | దాచటం – ఒకవేళ 'బ' అక్షరం మీమ్ సాకినహ్ తరువాత వస్తే మీమ్‌ను గున్నహ్‌తోపాటు ఇఖ్ఫా చేయడం జరుగుతుంది. | స్పష్టత: మీమ్‌ను గున్నహ్ లేకుండా స్పష్టంగా పలకడం. |
| అక్షరాలు | م | ب | 'బ' మరియు 'మీమ్' అక్షరం తప్ప అన్నీ అరబీ అక్షరాలు. |
| ఉదాహరణలు | فَقَالُوٓاْ إِنَّآ إِلَيۡكُم مُّرۡسَلُونَ<br>فِي قُلُوبِهِم مَّرَضٌ | تَرۡمِيهِم بِحِجَارَةٖ مِّن سِجِّيلٖ<br>إِنَّ رَبَّهُم بِهِمۡ يَوۡمَئِذٖ لَّخَبِيرُۢ | عليهم طيرا<br>لكم دينكم |

## అభ్యాసాలు 6

**1. రంగులు అద్దండి.**

ఇఖ్ఫా షఫవీ కొరకు ఎర్ర రంగు
ఇద్గామ్ షఫవీ కొరకు నీలి రంగు
ఇజ్హార్ షఫవీ కొరకు ఆకు పచ్చని రంగు.

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

**2. క్రింద పేర్కొన్న వాటి కొరకు ఖుర్ఆన్ నుంచి ఉదాహరణలు ఇవ్వండి.**

1) ఇఖ్ఫా షఫవి ..................................................................

2) ఇజ్హార్ షఫవి ..................................................................

3) ఇద్గామ్ షఫవి ..................................................................

### 3. సరయిన అర్థం ముందు తజ్వీద్ ఆదేశాన్ని సూచించే అంకెను పెట్టండి

1) ఇజ్‌హార్ ( ) ఎలాంటి ఒత్తులు లేని మీమ్.

2) ఇద్‌గామ్ ( ) నాసిక మధ్య నుండి వెలువడే శబ్దం.

3) ఇఖ్‌లాబ్ ( ) ఎలాంటి ఒత్తులు లేని నూన్.

4) ఇఖ్‌ఫా ( ) మార్పు చెందటం

5) అత్ తన్‌వీన్ ( ) దాచటం లేక మరుగు పర్చడం.

6) నూన్ సాకినహ్ ( ) ఈ నూన్ ఉచ్చరించబడుతుంది కాని, వ్రాయబడదు.

7) మీమ్ సాకినహ్ ( ) స్పష్టత

8) అల్ గున్నహ్ ( ) కలపటం

### 4. సరియైన జవాబును ఎన్నుకోండి.

1) ఇఖ్‌ఫా షఫవీ అక్షరాలు ఇవి (ن – م – ب )

2) ఇజ్‌హార్ అక్షరాలు ఇవి ( فرمن لب – خ غ ح ع ہ أ – الباء)

3) ఇద్‌గామ్ షఫవీ అక్షరాలు ఇవి ( ب – ف – م )

4) ఒక పదంలో ఇద్‌గామ్‌కు చెందిన అన్ని అక్షరాలుంటాయి

( يرملون – لن عمر – صف ذا ثنا )

5) ఇఖ్‌లాబ్ అక్షరం ఇది (ر – ب – ح)

6) ఇఖ్‌ఫా అక్షరాల సంఖ్య ఇది (12 - 15 - 7)

**5. జతపరచండి:**

**ఇఖ్లాబ్, ఇద్గామ్, ఇఖ్ఫా**

1- ﴿ وَنَفْسٍ وَمَا سَوَّىٰهَا ﴾ ٧ الشمس

2- ﴿ وَقَدْ خَابَ مَن دَسَّىٰهَا ﴾ ١٠ الشمس

3- ﴿ إِذِ ٱنۢبَعَثَ أَشْقَىٰهَا ﴾ ١٢ الشمس

غنة
గున్నహ్

ميم و غنة
మీమ్ మరియు గున్నహ్

غنة و شدة
గున్నహ్ మరియు షద్దహ్

**ఉపాధ్యాయులకు సూచన:**
నూన్ మరియు తన్వీన్‌ల స్థానాలను ఇఖ్‌లాబ్, ఇఖ్‌ఫా మరియు ఇద్‌గామ్‌లు ఆక్రమించేటప్పుడు చోటు చేసుకునే స్థితిని విద్యార్థులు గమనించాలి.

## ఇద్గామ్‌లో వివిధ రకాలు

1) ఇద్గామ్ ముతమాసిలైన్ - ఒకే రకంగా ఉండే రెండక్షరాల కలయిక. ( إدغام المتماثلين )

2) ఇద్గామ్ ముతజానిసైన్ - ఉచ్చారణలో ఒకే స్థానం కలిగి ఉన్న అక్షరాల కలయిక. ( إدغام المتجانسين )

3) ఇద్గామ్ ముతఖారిబైన్ - ఉచ్చారణలో దగ్గర స్థానం కలిగి ఉన్న అక్షరాల కలయిక. ( إدغام المتقاربين )

### 1) ఇద్గామ్ ముతమాసిలైన్

ఒకే పోలిక గల రెండు అక్షరాలు కలిసినప్పుడు, మొదటి అక్షరం ఒత్తు రహితంగా ఉండి, తర్వాతి అక్షరం ఒత్తు సహితంగా ఉన్నట్లయితే (ఒక పదంలోనయినా, రెండు పదాలలోనయినా) రెంటినీ కలపడం తప్పనిసరవుతుంది. తర్వాతి అక్షరం మీద షద్దహ్ ( ّ ) పెట్టబడుతుంది.

**ఉదాహరణలు:**

اضرب بّعصاك ﴿ وَإِذِ ٱسْتَسْقَىٰ مُوسَىٰ لِقَوْمِهِۦ فَقُلْنَا ٱضْرِب بِّعَصَاكَ ٱلْحَجَرَ ﴿٦٠﴾ ﴾ البقرة

وقد دّخلوا ﴿ وَإِذَا جَآءُوكُمْ قَالُوٓا۟ ءَامَنَّا وَقَد دَّخَلُوا۟ بِٱلْكُفْرِ وَهُمْ قَدْ خَرَجُوا۟ بِهِۦ ﴿٦١﴾ ﴾ المائدة

فلا يسرف فّي القتل ﴿ وَمَن قُتِلَ مَظْلُومًا فَقَدْ جَعَلْنَا لِوَلِيِّهِۦ سُلْطَٰنًا فَلَا يُسْرِف فِّى ٱلْقَتْلِ ﴿٣٣﴾ ﴾ الإسراء

يدرككّم الموت ﴿ أَيْنَمَا تَكُونُوا۟ يُدْرِككُّمُ ٱلْمَوْتُ وَلَوْ كُنتُمْ فِى بُرُوجٍ مُّشَيَّدَةٍ ﴿٧٨﴾ ﴾ النساء

من نّعمة ﴿ وَمَا لِأَحَدٍ عِندَهُۥ مِن نِّعْمَةٍ تُجْزَىٰٓ ﴿١٩﴾ ﴾ الليل

اذهب بّكتابي ﴿ ٱذْهَب بِّكِتَٰبِى هَٰذَا فَأَلْقِهْ إِلَيْهِمْ ثُمَّ تَوَلَّ عَنْهُمْ فَٱنظُرْ مَاذَا يَرْجِعُونَ ﴿٢٨﴾ ﴾ النمل

فمن نّكث ﴿ فَمَن نَّكَثَ فَإِنَّمَا يَنكُثُ عَلَىٰ نَفْسِهِۦ ﴿١٠﴾ ﴾ الفتح

من نّبي ﴿ وَكَمْ أَرْسَلْنَا مِن نَّبِىٍّ فِى ٱلْأَوَّلِينَ ﴿٦﴾ ﴾ الزخرف

لهم مّا يشاءون ﴿ لَهُم مَّا يَشَآءُونَ عِندَ رَبِّهِمْ ذَٰلِكَ جَزَآءُ ٱلْمُحْسِنِينَ ﴿٣٤﴾ ﴾ الزمر

(ఇద్గామ్ ముతమాసిలైన్‌ను గుర్తించండి)

రెండు నూన్‌లు, రెండు మీమ్‌లు వచ్చినప్పుడు గున్నహ్ తప్పనిసరి అవుతుందన్న విషయం గతంలో నూన్ మరియు మీమ్ సాకినాల భాగంలో పేర్కొనడం జరిగింది. వెనుకటి పుట 17 ను పరిశీలించండి.

### 2) ఇద్గామ్ ముతజానిసైన్ -ఉచ్చారణలో ఒకే స్థానం కలిగి ఉన్న అక్షరాల కలయిక.

రెండు అక్షరాలు ఒకే స్థానం నుండి వెలువడినప్పటికీ దేని ఉచ్చారణ దానిదయి ఉంటుంది. మొదటి అక్షరం ఒత్తు లేనిది గానూ, తర్వాతి అక్షరం ఒత్తు గలదిగాను ఉన్న పక్షంలో మొదటి అక్షరాన్ని తర్వాతి అక్షరంతో కలిపి తర్వాతి అక్షరంపై షద్దహ్ పెట్టడం జరుగుతుంది.

(ذ) అక్షరం (ظ) అక్షరంలా రూపాంతరం చెందడం. ఇది ఖుర్ఆన్‌లో రెండు చోట్ల వచ్చింది

إذ ظّلموا ﴿وَلَوْ أَنَّهُمْ إِذ ظَّلَمُوٓا۟ أَنفُسَهُمْ جَآءُوكَ فَٱسْتَغْفَرُوا۟ ٱللَّهَ ﴿٦٤﴾﴾ النساء

إذ ظّلمتم ﴿وَلَن يَنفَعَكُمُ ٱلْيَوْمَ إِذ ظَّلَمْتُمْ أَنَّكُمْ فِى ٱلْعَذَابِ مُشْتَرِكُونَ ﴿٣٩﴾﴾ الزخرف

'త' -(ت) అక్షరం(د) - దాల్‌లా రూపాంతరం చెందడం. ఇది ఖుర్ఆన్‌లో రెండు చోట్ల వచ్చింది.

فلما أثقلت دّعوا الله ربهما ﴿فَلَمَّآ أَثْقَلَت دَّعَوَا ٱللَّهَ رَبَّهُمَا لَئِنْ ءَاتَيْتَنَا صَٰلِحًا لَّنَكُونَنَّ مِنَ ٱلشَّٰكِرِينَ ﴿١٨٩﴾﴾ الأعراف

قال قد أُجيبت دّعوتكما ﴿قَالَ قَدْ أُجِيبَت دَّعْوَتُكُمَا فَٱسْتَقِيمَا وَلَا تَتَّبِعَآنِّ سَبِيلَ ٱلَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٨٩﴾﴾ يونس

దాల్(د)అక్షరం 'త'(ت) లా రూపాంతరం చెందడం. ఇది ఖుర్ఆన్‌లో అనేక చోట్ల వస్తుంది.

ولا أنا عابدٌ ما عبدتّم ﴿وَلَآ أَنَا۠ عَابِدٌ مَّا عَبَدتُّمْ ﴿٤﴾﴾ الكافرون

ومهدتّ له تمهيدا ﴿وَمَهَّدتُّ لَهُۥ تَمْهِيدًا ﴿١٤﴾﴾ المدثر

త (ت) అక్షరం 'త్వా'(ط) లా రూపాంతరం చెందడం. ఇది కూడా ఖుర్ఆన్‌లో రెండు సార్లు వచ్చింది.

فآمنت طّائفة من بني إسرائيل وكفرت طّائفة ﴿فَـَٔامَنَت طَّآئِفَةٌ مِّنۢ بَنِىٓ إِسْرَٰٓءِيلَ وَكَفَرَت طَّآئِفَةٌ ﴿١٤﴾﴾ الصف

(ఇద్గామ్ ముతజానిసైన్‌ను గుర్తించండి)

(ط) అక్షరం (ت) లా రూపాంతరం చెందడం. ఇది ఖుర్‌ఆన్‌లో నాలుగు సార్లు వస్తుంది.

على ما فرطتُ في جنب الله ﴿أَن تَقُولَ نَفْسٌ يَـٰحَسْرَتَىٰ عَلَىٰ مَا فَرَّطتُ فِى جَنۢبِ ٱللَّهِ وَإِن كُنتُ لَمِنَ ٱلسَّـٰخِرِينَ ﴿٥٦﴾﴾ الزمر

فقال أحطتُ بما ﴿قَالَ كَبِيرُهُمْ أَلَمْ تَعْلَمُوٓا۟ أَنَّ أَبَاكُمْ قَدْ أَخَذَ عَلَيْكُم مَّوْثِقًا مِّنَ ٱللَّهِ وَمِن قَبْلُ مَا فَرَّطتُمْ فِى يُوسُفَ ﴿٨٠﴾﴾ يوسف

ما فرطتّم في يوسف ﴿فَمَكَثَ غَيْرَ بَعِيدٍ فَقَالَ أَحَطتُ بِمَا لَمْ تُحِطْ بِهِۦ وَجِئْتُكَ مِن سَبَإٍۭ بِنَبَإٍ يَقِينٍ ﴿٢٢﴾﴾ النمل

لئن بسطتَ إليّ يدك ﴿لَئِنۢ بَسَطتَ إِلَىَّ يَدَكَ لِتَقْتُلَنِى مَآ أَنَا۠ بِبَاسِطٍ يَدِىَ إِلَيْكَ ﴿٢٨﴾﴾ المائدة

ఈ స్థితిలో ఇతర అక్షరాల్లా కాకుండా ఇద్‌గామ్ అసంపూర్ణంగా ఉంటుంది, కారణం (ط) అక్షరానికి గల ప్రత్యేక లక్షణం 'ఇత్‌బాఖ్' అలానే మిగిలి ఉండటం.

(ب) అక్షరం (م) మీమ్ గా రూపాంతరం చెందడం. ఖుర్‌ఆన్‌లో ఇది ఒకేసారి వస్తుంది.

يا بني اركب مّعنا ﴿يَـٰبُنَىَّ ٱرْكَب مَّعَنَا وَلَا تَكُن مَّعَ ٱلْكَـٰفِرِينَ ﴿٤٢﴾﴾ هود

(ث) అక్షరం (ذ) గా రూపాంతరం చెందడం. ఇది ఖుర్‌ఆన్‌లో ఒకేసారి వస్తుంది.

أو تتركه يلهث ذلك مثل القوم ﴿فَمَثَلُهُۥ كَمَثَلِ ٱلْكَلْبِ إِن تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ أَوْ تَتْرُكْهُ يَلْهَث ذَّٰلِكَ مَثَلُ ٱلْقَوْمِ ٱلَّذِينَ كَذَّبُوا۟ بِـَٔايَـٰتِنَا ﴿١٧٦﴾﴾ الأعراف

| ب | ث | ذ | ط | د | ت | |
|---|---|---|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ | ↓ | ↓ | ↓ |
| م | ذ | ظ | ت | ت | د | ط |

### 3) ఇద్ఘామ్ ముతఖారిబైన్ - ఉచ్చారణలో దగ్గర స్థానం కలిగి ఉన్న అక్షరాల కలయిక.

ఉచ్చారణలో దగ్గర స్థానం కలిగి ఉన్న రెండు అక్షరాలు, లక్షణ పరంగా కూడా కాసింత దగ్గర పోలిక కలిగి ఉంటాయి. మొదటి అక్షరం ఒత్తు రహితంగానూ, తర్వాతి అక్షరం ఒత్తు సహితంగా ఉండి ఇద్ఘామ్ ఆదేశాన్ని కలిగి ఉంటుంది.

(ఇద్ఘామ్ ముతఖారిబైన్ గుర్తించండి)

'లామ్' (ل) అక్షరం (ر) 'ర' గా రూపాంతరం చెందడం. ఇది ఖుర్ఆన్‌లో రెండు సార్లు వచ్చింది.

بل رّفعه الله إليه ﴿ بَل رَّفَعَهُ ٱللَّهُ إِلَيۡهِۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمٗا ﴿١٥٨﴾ ﴾ النساء

وقل رّب أنزلني منزلا ﴿ وَقُل رَّبِّ أَنزِلۡنِي مُنزَلٗا مُّبَارَكٗا وَأَنتَ خَيۡرُ ٱلۡمُنزِلِينَ ﴿٢٩﴾ ﴾ المؤمنون

'ఖాఫ్' (ق) అక్షరం (ك) 'కాఫ్' గా రూపాంతరం చెందడం. ఇది ఖుర్ఆన్‌లో ఒకేసారి వచ్చింది.

ألم نخلقكّم من ماء مهين ﴿ أَلَمۡ نَخۡلُقكُّم مِّن مَّآءٖ مَّهِينٖ ﴿٢٠﴾ ﴾ المرسلات

**ముఖ్యమయినది:** ఇద్‌గామ్ వచ్చిన అన్ని సమయాల్లోనూ రెండు అక్షరాల్లో మొదటిది ఒత్తు లేకుండా, రెండవది ఒత్తు కలిగి షద్దహ్ పెట్టబడి ఉంటుంది.

## అభ్యాసాలు 7

**1. క్రింద ఇవ్వబడిన ఆయతులలో ఉన్న ఇద్గామ్‌లను రంగులో ఇవ్వబడ్డ రకాలతో జత పర్చండి.**

| 1) ముతజానిసైన్ | 2) ముతఖారిబైన్ | 3) ముతమాసిలైన్ |
|---|---|---|
| المتجانسين | المتقاربين | المتماثلين |

1- ﴿ أَلَمْ نَخْلُقكُّم مِّن مَّآءٍ مَّهِينٍ ﴿٢٠﴾ ﴾ المرسلات ( )

2- ﴿ بَل رَّفَعَهُ ٱللَّهُ إِلَيْهِ ۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٥٨﴾ ﴾ النساء ( )

3- ﴿ يَٰبُنَيَّ ٱرْكَب مَّعَنَا وَلَا تَكُن مَّعَ ٱلْكَٰفِرِينَ ﴿٤٢﴾ ﴾ هود ( )

4- ﴿ وَلَآ أَنَا۠ عَابِدٌ مَّا عَبَدتُّمْ ﴿٤﴾ ﴾ الكافرون ( )

5- ﴿ وَقُل رَّبِّ أَنزِلْنِى مُنزَلًا مُّبَارَكًا وَأَنتَ خَيْرُ ٱلْمُنزِلِينَ ﴿٢٩﴾ ﴾ المؤمنون ( )

6- ﴿ وَمَهَّدتُّ لَهُۥ تَمْهِيدًا ﴿١٤﴾ ﴾ المدثر ( )

7- ﴿ أَيْنَمَا تَكُونُوا۟ يُدْرِككُّمُ ٱلْمَوْتُ وَلَوْ كُنتُمْ فِى بُرُوجٍ مُّشَيَّدَةٍ ۗ ﴿٧٨﴾ ﴾ النساء ( )

8- ﴿ فَمَثَلُهُۥ كَمَثَلِ ٱلْكَلْبِ إِن تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ أَوْ تَتْرُكْهُ يَلْهَث ۚ ذَّٰلِكَ مَثَلُ ٱلْقَوْمِ
ٱلَّذِينَ كَذَّبُوا۟ بِـَٔايَٰتِنَا ۚ ﴿١٧٦﴾ ﴾ الأعراف ( )

9- ﴿ وَإِذَا جَآءُوكُمْ قَالُوٓا۟ ءَامَنَّا وَقَد دَّخَلُوا۟ بِٱلْكُفْرِ وَهُمْ قَدْ خَرَجُوا۟ بِهِۦ ۚ ﴿٦١﴾ ﴾ المائدة ( )

10- ﴿ فَقَالُوٓا۟ إِنَّآ إِلَيْكُم مُّرْسَلُونَ ﴿١٤﴾ ﴾ يس ( )

11- ﴿ وَمَن قُتِلَ مَظْلُومًا فَقَدْ جَعَلْنَا لِوَلِيِّهِۦ سُلْطَٰنًا فَلَا يُسْرِف فِّى ٱلْقَتْلِ ۖ ﴿٣٣﴾ ﴾ الإسراء ( )

**2. క్రింద పేర్కొన్నవాటికి ఖుర్ఆన్ నుంచి ఉదాహరణలు ఇవ్వండి.**

1) ఇద్గామ్ ముతజానిసైన్ ..........................................................................................

2) ఇద్గామ్ ముతఖారిబైన్ ..........................................................................................

3) ఇద్గామ్ ముతమాసిలైన్ ..........................................................................................

**3. జోడించండి:**

| క్రమ సం. | (ఎ) | (బి) |
|---|---|---|
| 1 | తజ్వీద్ నిబంధన ఇద్గామ్ ముతజానిసైన్ | ఒకే పోలిక గల రెండు అక్షరాలు – అవి ఒకదాని పిదప మరొకటి వస్తాయి. మొదటిది ఒత్తు లేకుండా ఉంటుంది. (సాకిన్) |
| 2 | తజ్వీద్ నిబంధన ఇద్గామ్ ముతమాసిలైన్ | రెండక్షరాలు ఒకే స్థానం నుంచి ఉచ్ఛరించబడినా లక్షణంలో తేడా ఉంటుంది. మొదటిది ఒత్తు లేకుండా ఉంటుంది. (సాకిన్) |
| 3 | తజ్వీద్ నిబంధన ఇద్గామ్ ముతఖారిబైన్ | ఉచ్చారణలో ఒకటి మరొకదానికి దగ్గర ఉండి, లక్షణంలో ఒకింత దగ్గరగా ఉంటుంది. మొదటిది ఒత్తు లేకుండా ఉంటుంది. (సాకిన్) |

## లామ్ షమ్సియ్యహ్‌తో ఉన్న ఇద్‌గామ్ మరియు లామ్ ఖమరియ్యహ్‌తో ఉండే ఇజ్‌హార్

## إدغام اللام الشمسية وإظهار اللام القمرية

అరబీ భాషలో అనిశ్చిత పదం (ఇన్‌డిఫినిట్ ఆర్టికల్) నామ వాచకం చివర్లో తన్‌వీన్ ద్వారా పలకబడుతుంది. నిశ్చిత పదం (డిఫినిట్ ఆర్టికల్) నామ వాచకానికి ముందు వచ్చే దానితో అది 'అల్' (الـ) గా వస్తుంది.

వ్రాయబడినప్పుడు 'అల్' మారదు. దాని ఉచ్చారణ తరువాత వచ్చే అక్షరాన్ని బట్టి ఉంటుంది. ఇది ఇద్‌గామ్, ఇజ్‌హార్ నిబంధన ప్రకారం ఉంటుంది.
లామ్ ఉచ్చారణలో సమీప స్థానం గల అక్షరం ముందు వచ్చి, లక్షణంలో సయితం దగ్గర పోలిక గలదయి ఉన్న పక్షంలో ఆ అక్షరంతో లామ్‌ను కలపడం జరుగుతుంది. దాన్ని ఇద్గామ్ షమ్సీ అంటారు.
ఈ స్థితి కలిగిన అక్షరాలు 14. వీటిని షమ్సీ అక్షరాలు అంటారు. కారణం వాటి స్థితి షీన్ అక్షరం స్థితితో ఉంటుంది దానికి ముందు అల్ వచ్చినప్పుడు. الشّمس పదంలో లాగన్న మాట. ఈ అక్షరాలను మినహాయించి లామ్ మరేతర అక్షరాల ముందు వచ్చినా దాన్ని ఖమరియ్యహ్‌గా వ్యవహరిస్తారు, దాని ఆదేశం ఇజ్హార్‌గా ఉంటుంది.
ఈ స్థితిలో లామ్ తర్వాత వచ్చే అక్షరాలు ఉచ్చారణ స్థానంలో దానికన్నా దూరంగా ఉంటాయి. ఈ కారణంగా వాటి ముందు లామ్‌ను సులభంగా పలికే సౌకర్యం ఉంటుంది. అవి 14 అక్షరాలు. వీటిని ఖమరియ్యహ్ అక్షరాలు అంటారు. కారణం అల్ ఖమర్ القَمر పదంలోని ఖాఫ్‌తో దగ్గర పోలిక కలిగి ఉండటం.

أ ب ت ث ج ح خ د ذ ر ز س ش ص ض ط ظ

ع غ ف ق ك ل م ن هـ و ي

**ఉదాహరణ:**

﴿ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ ٱلْمِسْكِينِ ﴿٣﴾ ﴾ الماعون

﴿ نَارُ ٱللَّهِ ٱلْمُوقَدَةُ ﴿٦﴾ ﴾ الهمزة

﴿ أَلْهَىٰكُمُ ٱلتَّكَاثُرُ ﴿١﴾ ﴾ التكاثر

﴿ وَٱلتِّينِ وَٱلزَّيْتُونِ ﴿١﴾ ﴾ التين

﴿ قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ﴿١﴾ ﴾ الناس

(లామ్ షమ్సియ్యహ్, లామ్ ఖమరియ్యహ్ స్థానాలను గుర్తించండి)

## అభ్యాసాలు 8

1. 'లామ్' నిబంధనల ప్రకారం క్రింద పదాలను పట్టికలో కూర్చండి.

الصمد – الوسواس – الناس – الخناس – النفاثات – الجنة – الضحى – الكوثر – البلد – الشمس – الليل – الأولى – القمر

| (لام الشمسية) లామ్ షమ్సియ్యహ్ | (لام القمرية) లామ్ ఖమరియ్యహ్ |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**2. క్రింద ఇవ్వబడిన సూరాలను పారాయణం చేసిన తర్వాత ప్రతి 'లామ్ తారీఫ్' క్రింద గీత గీయండి. ఆనక ఆయా పదాలను వ్రాసి, ఆపై లామ్‌కి సంబంధించిన నిబంధనను పేర్కొనండి.**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
إِنَّآ أَعْطَيْنَـٰكَ ٱلْكَوْثَرَ ﴿١﴾ فَصَلِّ لِرَبِّكَ وَٱنْحَرْ ﴿٢﴾
إِنَّ شَانِئَكَ هُوَ ٱلْأَبْتَرُ ﴿٣﴾

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
لِإِيلَـٰفِ قُرَيْشٍ ﴿١﴾ إِۦلَـٰفِهِمْ رِحْلَةَ ٱلشِّتَآءِ وَٱلصَّيْفِ
﴿٢﴾ فَلْيَعْبُدُوا۟ رَبَّ هَـٰذَا ٱلْبَيْتِ ﴿٣﴾ ٱلَّذِىٓ أَطْعَمَهُم
مِّن جُوعٍ وَءَامَنَهُم مِّنْ خَوْفٍۭ ﴿٤﴾

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

............ పదంలో లామ్.............................గా పిలవబడుతుంది. దాని నిబంధన............................

**3. క్రింద ఇవ్వబడిన వాటికి ఖుర్‌ఆన్ నుంచి కొన్ని ఉదాహరణలివ్వండి.**

1) ఇద్‌గామ్ లామ్ షమ్సియ్యహ్: ..........................................................................

..........................................................................................

2) ఇజ్‌హార్ లామ్ ఖమరియ్యహ్: ..........................................................................

..........................................................................................

4. లామ్ తారీఫ్‌తోపాటు ఖాప్ నిబంధనను పోలి ఉన్న అక్షరాలను గుద్రంగా చుట్టండి మరియు లామ్ తారీఫ్‌తో పాటు షీన్ నిబంధనను పోలి ఉన్న అక్షరం క్రింద గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

## అల్ మద్ (దీర్ఘం)

**భాషా పరమయిన అర్థం:** పొడిగింపు లేక అధికం
**పారిభాషిక నిర్వచనం:** మద్ అక్షర శబ్దాన్ని పొడిగించి పలకడం. తద్వారా పదం స్పష్టంగా పలుకబడటంతోపాటు ఖచ్చితమయిన నిబంధన గలదయి ఉంటుంది.

**'మద్' అక్షరాలు మూడు రకాలు:**

1. అలిఫ్: అలిఫ్ సాకినహ్‌కన్నా ముందు ఫత్హా వచ్చినప్పుడు (جَا) దాన్ని 'మద్' బిల్ అలిఫ్– అలిఫ్‌తో కూడిన మద్ అంటారు.

2. వావ్: వావ్ సాకినహ్‌కన్నా ముందు దమ్మహ్ వచ్చినప్పుడు (جُو) దాన్ని మద్ బిల్ వావ్ – వావ్‌తో కూడిన మద్ అంటారు.

3. యా: యా సాకినహ్ ముందు కస్రహ్ వచ్చినప్పుడు (جِی) దాన్ని మద్ బిల్ యా – యాతో కూడిన మద్ అంటారు.

'మద్' అక్షరాలు క్రింది ప్రతి పదంలో కనబడతాయి.

(أُوتِينَا) (نُوحِيهَا) (أُوذِينَا)

**నీలి రంగు – మద్ బిల్ వావ్**
**ఎర్ర రంగు – మద్ బిల్ యా**
**ఆకుపచ్చ రంగు – మద్ బిల్ అలిఫ్**

**'మద్' రెండు విధాలుగా విభజించబడింది.**

1) మద్ అస్‌లీ తబీయి – సహజసిద్ధమైన అసలు 'మద్'

2) మద్ ఫర్‌యీ – పాక్షికంగా (తాత్కాలికంగా) వచ్చే 'మద్'

**ఉపాధ్యాయులకు గమనిక :**
పుస్తకం చివర్లో ఇవ్వబడిన సూరాలలో విద్యార్థులు 'మద్' అక్షరాలను గుర్తించి ఉపాధ్యాయులకు చూపించి సరి చేసుకోవాలి.

## మద్ అస్లీ తబీయి నిబంధనలు

దీన్ని సహజసిద్ధమైన అస్లీ 'మద్' అని ఎందుకంటారంటే, ఇది అన్ని మద్‌లకు మూలం గనక. దీన్ని ఎక్కువ చేయటం లేక తక్కువ చేయటం జరగదు.
సహజ మూల 'మద్' (అల్ మద్ తబీయీ లేదా మద్ అల్ అసలీ)కి కారణం మద్ అక్షరాలు (ا، و، ي) అయితే వాటి తర్వాత హమ్జాగానీ, సుకూన్‌గానీ రాకూడదు.

ఉదాహరణ: بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

## ఈ రకమైన 'మద్' ఎంత సుదీర్ఘంగా ఉంటుంది?

ఇది రెండు ఒత్తుల నివిడికి సమానం.

ఇక్కడ సహజ మూల 'మద్'తో అనుబంధమయిన మూడు రకాల 'మద్'లున్నాయి. వాటి నివిడి కూడా రెండు ఒత్తులకు సమాన మయినదే.
**1) మద్ బదల్ – మార్చబడే 'మద్':** దీని నివిడి రెండు ఒత్తులకు సమానం. దీన్ని మద్ బదల్ అని ఎందుకంటా రంటే, హమ్‌జహ్ మద్ అక్షరంతో మార్చ బడుతుంది గనక. ఈ స్థితిలో హమ్‌జహ్ మద్ అక్షరానికన్నా ముందు వస్తుంది.

**ఉదాహరణలు:**

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِۦ وَٱلْمُؤْمِنُونَ ﴾ البقرة – ءامن

﴿ أُو۟لَٰٓئِكَ كَتَبَ فِى قُلُوبِهِمُ ٱلْإِيمَٰنَ وَأَيَّدَهُم بِرُوحٍ مِّنْهُ ﴾ المجادلة – إيمان

﴿ فَأَمَّا مَنْ أُوتِىَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَيَقُولُ هَآؤُمُ ٱقْرَءُوا۟ كِتَٰبِيَهْ ١٩ ﴾ الحاقة – أوتي

**2) మద్ ఇవజ్:** దీని నివిడి రెండు ఒత్తులకు సమానం.
దీన్ని మద్ ఇవజ్ అని ఎందుకంటారంటే, వఖ్ఫ్ స్థితిలో ఈ మద్ తన్వీన్‌కి బదులుగా వస్తుంది.

**ఉదాహరణలు:**

﴿ وَرَأَيْتَ ٱلنَّاسَ يَدْخُلُونَ فِى دِينِ ٱللَّهِ أَفْوَاجًا ٢ ﴾ النصر – أفواجاً أفواجا

﴿ ذَٰلِكَ ٱلْكِتَٰبُ لَا رَيْبَ ۛ فِيهِ ۛ هُدًى لِّلْمُتَّقِينَ ٢ ﴾ البقرة – هدىً هدا

**3. మద్ద్ సిలహ్ సుగ్రా- మైనర్ అనుబంధ 'మద్':** దీని నిడివి రెండు ఒత్తులకు సమానం (ـه) అక్షరం పదం చివర్లో వచ్చి అక్కడ లేని మూడో వ్యక్తికి సంబంధించిన విభక్తి ప్రత్యయం (జమీర్ గాయిబ్) అయి ఉంటుంది.

ఉదాహరణ:

﴿أَلَمْ نَجْعَل لَّهُۥ عَيْنَيْنِ ۝٨﴾ البلد – لهُ و لهو

﴿وَكَانَ لَهُۥ ثَمَرٌ فَقَالَ لِصَٰحِبِهِۦ وَهُوَ يُحَاوِرُهُۥٓ أَنَا۠ أَكْثَرُ مِنكَ مَالًا وَأَعَزُّ نَفَرًا ۝٣٤﴾

الكهف – يحاورهُ و يحاورهو

﴿ٱللَّهُ لَطِيفٌۢ بِعِبَادِهِۦ يَرْزُقُ مَن يَشَآءُ ۝١٩﴾ الشورى – بعباده ِي بعبادهي

ఈ మద్ క్రింద ఇవ్వబడిన షరతులు ఉన్న పక్షంలో పలుకబడుతుంది.

(1) (ـه) ముందు సుకూన్ లేదా మద్ రాకూడదు.

(2) 'హమ్‌జహ్' పిదప (ـه) రాని పక్షంలో.

## అభ్యాసాలు 9

**1. ఆయత్‌లను మద్ రకాలను బట్టి జతపర్చండి.**

| | |
|---|---|
| 1- ﴿ وَزَرَابِيُّ مَبْثُوثَةٌ ﴿١٦﴾ ﴾ الغاشية | మద్ ఇవజ్<br>مد عوض |
| 2- ﴿ تُسْقَىٰ مِنْ عَيْنٍ ءَانِيَةٍ ﴿٥﴾ ﴾ الغاشية | |
| 3- ﴿ هَلْ أَتَىٰكَ حَدِيثُ ٱلْغَـٰشِيَةِ ﴿١﴾ ﴾ الغاشية | మద్ సిలహ్ సుగ్రా<br>مد صلة |
| 4- ﴿ بَلَىٰٓ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرًا ﴿١٥﴾ ﴾ الانشقاق | |
| 5- ﴿ وَٱلْعَـٰدِيَـٰتِ ضَبْحًا ﴿١﴾ ﴾ العاديات | మద్ బదల్<br>مد بدل |
| 6- ﴿ وَإِنَّهُۥ عَلَىٰ ذَٰلِكَ لَشَهِيدٌ ﴿٧﴾ ﴾ العاديات | |
| 7- ﴿ أَن رَّءَاهُ ٱسْتَغْنَىٰٓ ﴿٧﴾ ﴾ العلق | మద్ అస్లీ తబీయి<br>مد طبيعي |

**2. క్రింద ఇవ్వబడిన వాటికి ఖుర్‌ఆన్ నుంచి కొన్ని ఉదాహరణలివ్వండి.**

1) మద్ తబీయి: ..............................................................................

..............................................................................

2) మద్ ఇవజ్: ..............................................................................

..............................................................................

3) మద్ సిలహ్ సుగ్‌రా: ..............................................................................

..............................................................................

4) మద్ బదల్ : ..............................................................................

..............................................................................

## మద్ ఫర్‌యీా - పాక్షికంగా వచ్చే మద్ద్

**నిర్వచనం:** దీని నివిడి మద్ తబీయికన్నా అధికంగా ఉంటుంది. కారణం, హమ్జా మరియు సుకూన్.

### 1.హమ్జా వలన వచ్చే మద్

| మద్ ముత్తసిల్ (అంటే కలిసి ఉండే మద్) | | |
|---|---|---|
| 1. | మద్ ముత్తసిల్ | ఒకే పదంలో మద్ తరువాత హమ్‌జహ్ వచ్చినప్పుడు ఈ మద్ వస్తుంది. |
| | మద్ నివిడి | 4 లేక 5 హరకాత్‌లు |
| | ఉదాహరణలు | طَآئِفَةٌ - عَآئِلًا - خَطِيٓئَةً - جَزَآءً |
| మద్ద్ మున్‌ఫసిల్  విడిగా ఉండే మద్ | | |
| 2. | మద్ మున్‌ఫసిల్ | మొదటి పదంలో చివరగా వస్తుంది. ఆపై తదుపరి పదంలోని మొదటి అక్షరం హమ్‌జహ్ అయి ఉంటుంది. |
| | మద్ నివిడి | 2, 4 లేదా 5 హరకాత్‌లు |
| | ఉదా : | يَـٰٓأَيُّهَا ٱلنَّاسُ - فِىٓ أَنفُسِهِمْ |
| మద్ద్ సిలా కుబ్రా | | |
| 3. | మద్ సిలా కుబ్రా | (ـه) అక్షరం పులింగం తృతీయావిభక్తి పదానికి చివర్లో వస్తుంది. తరువాత పదం హమ్‌జహ్‌తో మొదలవుతుంది. |
| | మద్ నివిడి | 2, 4 లేదా 5 హరకాత్‌లు |
| | ఉదా : | وَثَاقَهُۥٓ أَحَدٌ - يُؤَدِّهِۦٓ إِلَيْكَ |

**ముత్తసిల్ మద్‌ను గుర్తించండి.**

**మద్ మున్‌ఫసిల్ ఉన్న చోటును గుర్తించండి.**

**(మద్ సిలహ్ కుబ్రా ఉన్న స్థానాన్ని గుర్తించండి.**

**ఉపాధ్యాయులకు గమనిక :**
విద్యార్థులు ఈ 'మద్'ను బాగా అభ్యాసం చేయాలి.

## అభ్యాసాలు 10

హమ్‌జహ్‌తో వచ్చే మద్ రకంతో క్రింది ఖాళీలను పూరించండి.

1) ﴿وَمَا يُكَذِّبُ بِهِۦٓ إِلَّا كُلُّ مُعْتَدٍ أَثِيمٍ ﴿١٢﴾﴾ المطففين

ఈ ఆయత్‌లో మద్ నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

2) ﴿بَلَىٰٓ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرًا ﴿١٥﴾﴾ الانشقاق

ఈ ఆయత్‌లో మద్‌నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

3) ﴿أَخْرَجَ مِنْهَا مَآءَهَا وَمَرْعَىٰهَا ﴿٣١﴾﴾ النازعات

ఈ ఆయత్‌లో మద్ నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

4) ﴿فَقُلْ هَل لَّكَ إِلَىٰٓ أَن تَزَكَّىٰ ﴿١٨﴾﴾ النازعات

ఈ ఆయత్‌లో మద్ నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

5) ﴿وَأَمَّا مَن جَآءَكَ يَسْعَىٰ ﴿٨﴾﴾ عبس

ఈ ఆయత్‌లో మద్ నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

6) ﴿أَيَحْسَبُ أَن لَّمْ يَرَهُۥٓ أَحَدٌ ﴿٧﴾﴾ البلد

ఈ ఆయత్‌లో మద్ నిబంధన ............................ ఈ పదంలో.......................ఎందుకంటే .......................

## 2. సుకూన్ వలన ఏర్పడే మద్

మద్ లాజిమ్ – తప్పనిసరి మద్: అది నాలుగు విధాలుగా విభజించబడింది.

**1. మద్ లాజిమ్ కలిమీ** – తప్పనిసరి మద్ పదం
- ముఖఫ్ఫఫ్
- ముసఖ్ఖల్

**2. మద్ లాజిమ్ హర్ఫి** – తప్పనిసరి మద్ అక్షరం
- ముఖఫ్ఫఫ్
- ముసఖ్ఖల్

**3. మద్ ఆరిజ్ లిస్సుకూన్** – సుకూన్ కొరకు వచ్చిన మద్.

**4. మద్ లీన్** – సున్నితంగా లాగి ఉచ్ఛరించే మద్.

**మద్ లాజిమ్ - మద్ లాజిమ్ కలిమీ**

| మద్ లాజిమ్ కలిమీ -తప్పనిసరి మద్ (అ) ముఖఫ్ఫఫ్ (తేలికైన) | | |
|---|---|---|
| 1. | మద్ లాజిమ్ కలిమి ముఖఫ్ఫఫ్ | మద్ అక్షరం పిదప అదే పదంలో స్వాభావిక సుకూన్ వచ్చినప్పుడు ఇది వస్తుంది. |
| | ఒత్తుల సంఖ్య | 6 |
| | ఉదాహరణ | ఖుర్ఆన్‌లో ఒక పదం ఉంది ءَآلْـَٔنَ . యూనుస్ సూరాలో రెండు సార్లు వచ్చింది.(51మరియు 91 ఆయతులు) |
| **(ఆ) మద్ లాజిమ్ కలిమీ ముసఖ్ఖల్ (బరువైనది)** | | |
| | మద్ లాజిమ్ కలిమి ముసఖ్ఖల్ | ఒక పదంలో మద్ అక్షరం తరువాత షద్దహ్ వచ్చిచనప్పుడు. |
| | ఒత్తుల సంఖ్య | 6 |
| | ఉదాహరణ | ٱلضَّآلِّينَ - ٱلطَّآمَّةُ - ٱلْحَآقَّةُ - ءَآلذَّكَرَيْنِ |

(మద్ లాజిమ్ కలిమీ ముఖఫ్ఫఫ్ స్థానాన్ని గుండ్రంగా చుట్టండి

(మద్ లాజిమ్ కలిమి ముసఖ్ఖల్ స్థానాన్ని గుండ్రంగా చుట్టండి)

## మద్ లాజిమ్ హర్ఫ్ (తప్పనిసరి మద్ద్ అక్షరం)

| | | |
|---|---|---|
| (అ) ముఖఫ్ఫఫ్ (తేలికయినది) | | |
| 2. | మద్ లాజిమ్ హర్ఫి ముఖఫ్ఫఫ్ | మద్ అక్షరం పిదప సుకూన్ వచ్చినప్పుడు. صادْ قافْ |
| | ఒత్తుల సంఖ్య | 6 |
| | ఉదాహరణ | قٓ - صٓ |
| (బి) ముసఖ్ఖల్ (బరువైనది) | | |
| | మద్ లాజిమ్ హర్ఫి ముసఖ్ఖల్ | మద్ అక్షరం పిదప షద్దహ్ వచ్చినప్పుడు |
| | ఒత్తుల సంఖ్య | 6 |
| | ఉదాహరణ: | ఇద్గామ్ ముతమాసిలైన్‌తోపాటు మనం ఇలా చదవాలి.<br>الٓمٓ ألف لامّيم |

(మద్ లాజిమ్ హర్ఫ్ ముఖఫ్ఫఫ్ స్థానాన్ని గుర్తించండి)

(మద్ లాజిమ్ హర్ఫ్ ముసఖ్ఖల్ స్థానాన్ని గుర్తించండి)

**ఉపాధ్యాయులకు గమనిక :**

షద్దహ్ అక్షరం రెండు అక్షరాలు కలిసి ఉంటుంది. ఒకటి సుకూన్‌తోనూ మరొకటి హర్కహ్‌తో వస్తుంది. దీనిని విద్యార్థులకు స్పష్టంగా విడమరచి చెప్పాలి.

**ఉదాహరణ:** شَدَّة : شَدْدَة    مَدَّ : مَدْدَ

| మద్ ఆరిజ్ లిస్సుకూన్ (సుకూన్ కారణంగా వచ్చే మద్) | | |
|---|---|---|
| **3.** | **మద్ ఆరిజ్ లిస్సుకూన్** | పారాయణం చేస్తూ ఆగిపోయినప్పుడు మనం ఆగిన అక్షరానికన్నా ముందు వచ్చే మద్ అక్షరం.. దీన్నే మద్ ఆరిజ్ లిస్సుకూన్ అంటారు. |
| | ఒత్తుల సంఖ్య: | 2, 4 లేదా 6 |
| | ఉదాహరణ | بَصِيرٌ ـ اَلْحِسَابِ ـ تَعْلَمُونَ |

(మద్ ఆరిజ్ లిస్సుకూన్ స్థానాన్ని గుర్తించండి)

| మద్ లీన్ (తేలికగా పలుకబడే మద్) | | |
|---|---|---|
| **4.** | **మద్ లీన్** | పారాయణం చేస్తూ ఆగిపోయినప్పుడు మనం ఆగిన అక్షరానికన్నా ముందు వచ్చే లీన్ అక్షరం. దీన్నే మద్ లీన్ అంటారు. |
| | ఒత్తుల సంఖ్య: | 2, 4, లేదా 6 |
| | ఉదాహరణ | اَلسَّوْءِ ـ خَوْفٍ ـ قُرَيْشٍ ـ وَالصَّيْفِ |

(మద్ లీన్ స్థానాన్ని గుర్తించండి)

# మద్ - దీర్ఘం

- మద్ తబీయి: రెండు ఒత్తులకు సమానం. ఇది వావ్‌తో, యాతో, అలిఫ్‌తో కూడిన మద్‌గా ఉంటుంది.
  - మద్ బదల్ (2 హరకాత్‌లు) మద్ అక్షరం ముందు హమ్జ వస్తుంది.
  - మద్ద్ ఇవజ్: (2 హరకాత్‌లు) మనం ఆగినప్పుడు తన్‌వీన్ ఫతహ్ స్థానంలో ఈ మద్ వస్తుంది.
  - మద్ద్ సిలహ్ సుగ్రా: (2హరకాత్‌లు) తృతీయా విభక్తి పులింగ సర్వనామ చివర్లో వస్తుంది.
    له و - لهو ، يحاوره و - يحاورهو ،
    بعباده ے - بعبادهي
- మద్ ఫర్‌యీ: రెండు ఒత్తులకన్నా ఎక్కువ. మద్ అక్షరాల తరువాత సుకూన్ లేక హమ్‌జా వచ్చినప్పుడు ఇది సంభవిస్తుంది.
  - మద్ద్ అక్షరం తరువాత హమ్‌జా వస్తుంది
    - మద్ ముత్తసిల్: (4 నుంచి 5 హరకాత్‌లు) మద్ అక్షరం తరువాత ఒకే పదంలో హమ్‌జా వస్తుంది.
    - మద్ మున్‌ఫసిల్: (2, 4 లేదా 5 హరకాత్‌లు) అక్షరం చివర్లో మద్ అక్షరం వస్తుంది. దాని తరువాత పదం హమ్‌జాతో మొదలవుతుంది.
    - మద్ సిలహ్ కుబ్రా (2, 4 లేదా 5 హరకాత్‌లు): తృతీయా విభక్తి పులింగ నామవాచకం తరువాత హమ్‌జా వస్తుంది.
  - మద్ అక్షరం తరువాత సుకూన్ వస్తుంది
    - మద్ ఆరిజ్ లిస్సుకూన్: (2,4 లేదా 5 హరకాత్‌లు): మద్ అక్షరం ఉన్న పదం మీద మనం ఆగినప్పుడు దాన్ని మద్ ఆరిజ్ లిస్సుకూన్‌గా పలుకుతాం.
    - మద్ లాజిమ్
      - కలిమీ (ముఖఫ్ఫఫ్, ముసఖ్ఖల్)
        - ముఖఫ్ఫఫ్: (6 హరకాత్‌లు): మద్ తరువాత సుకూన్ వస్తుంది. ఇది ఖుర్‌ఆన్‌లో కేవలం ఒకే పదంలో వచ్చింది. సూర యూనుస్‌లో రెండు సార్లు దీన్ని ప్రస్తావించడం జరిగింది.
        - ముసఖ్ఖల్: ( 6 హరకాత్‌లు) మద్ పిదప తష్‌దీద్ వస్తుంది. ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ఉంది.
      - హర్ఫీ ముసఖ్ఖల్, ముఖఫ్ఫఫ్
        - ఇది కొన్ని సూరాల ముందు ముఖత్తఆత్ అక్షరాల రూపంలో వస్తుంది. ఉదా: బఖర సూరాలో الم లామ్ ఉచ్చారణలో (బరువుగా ఉంటుంది. ఎందుకంటే దాని తార్వత షద్దహ్ ఉంది గనక. అలానే మీమ్‌లో ముఖఫ్ఫఫ్ (తేలిక)గా ఉంటుంది – దాని తర్వాత సుకూన్ ఉంది గనక.
    - మద్ లీన్: (2, 4 లేదా 6 హరకాత్‌లు): హర్ఫ్ లీన్‌కన్నా ముందు ఫత్హా ఉండే పదం మీద ఆగినప్పుడు ఇది వస్తుంది.

## అభ్యాసాలు 11

**1. క్రింద గీత గీసిన మద్ రకాన్ని, దాని నివిడిని పేర్కొనండి.**

| మద్ నివిడి | మద్ రకం | ఆయత్ |
|---|---|---|
| | | ﴿ وَكُنَّا قَوۡمًا ضَآلِّينَ ﴿١٠٦﴾ ﴾ المؤمنون |
| | | ﴿ ذَٰلِكَ بِأَنَّهُمۡ كَانَت تَّأۡتِيهِمۡ رُسُلُهُم بِٱلۡبَيِّنَٰتِ ﴿٢٢﴾ ﴾ غافر |
| | | ﴿ إِنَّآ أَعۡطَيۡنَٰكَ ٱلۡكَوۡثَرَ ﴿١﴾ ﴾ الكوثر |
| | | ﴿ إِذَا ٱلسَّمَآءُ ٱنشَقَّتۡ ﴿١﴾ ﴾ الانشقاق |
| | | ﴿ أَثُمَّ إِذَا مَا وَقَعَ ءَامَنتُم بِهِۦٓۚ ءَآلۡـَٰٔنَ وَقَدۡ كُنتُم بِهِۦ تَسۡتَعۡجِلُونَ ﴿٥١﴾ ﴾ يونس |

﴿ فَإِذَا جَآءَتِ ٱلصَّآخَّةُ ﴿٣٣﴾ يَوۡمَ يَفِرُّ ٱلۡمَرۡءُ مِنۡ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِۦ وَأَبِيهِ ﴿٣٥﴾ وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ ٱمۡرِيٕٖ مِّنۡهُمۡ
يَوۡمَئِذٖ شَأۡنٞ يُغۡنِيهِ ﴿٣٧﴾ ﴾ عبس

**2. పైన ఇచ్చిన ఆయత్‌లలో ఉన్న మద్ రకాలను గుర్తించి ఆ పదాలను క్రింద వ్రాయండి.**

1) మద్ ముత్తసిల్ ..........................................................................................

2) మద్ సిలహ్ ..........................................................................................

3) మద్ లాజిమ్ ..........................................................................................

4) మద్ ఆరిజ్ లిస్సుకూన్ ..........................................................................................

5) మద్ తబీయి ..........................................................................................

**3. క్రింద గీత గీసిన పదాలలో మద్ రకాన్ని, నివిడిని గుర్తించండి.**

| మద్ నివిడి | మద్ రకం | ఆయత్ |
|---|---|---|
| | | ﴿الٓمٓ ۝١﴾ البقرة |
| | | ﴿وَعۡدَ ٱللَّهِ حَقّٗاۚ وَمَنۡ أَصۡدَقُ مِنَ ٱللَّهِ قِيلٗا ۝١٢٢﴾ النساء |
| | | ﴿الٓمٓ ۝١ تِلۡكَ ءَايَٰتُ ٱلۡكِتَٰبِ ٱلۡحَكِيمِ ۝٢﴾ لقمان |
| | | ﴿فَذَكِّرۡ إِنَّمَآ أَنتَ مُذَكِّرٞ ۝٢١﴾ الغاشية |

**4. క్రింద ఇచ్చిన వాటికి ఖుర్ఆన్ నుంచి కొన్ని ఉదాహరణలివ్వండి.**

1) మద్ ముత్తసిల్ ..................................................................................

2) మద్ మున్ఫసిల్ ..................................................................................

3) మద్ సిలహ్ కుబ్రా ..................................................................................

4) మద్ లాజిమ్ కలిమీ ముఖఫ్ఫఫ్ ..................................................................................

5) మద్ లాజిమ్ కలిమీ ముసఖ్ఖల్ ..................................................................................

6) మద్ లాజిమ్ హరఫీ ముఖఫ్ఫఫ్ ..................................................................................

7) మద్ లాజిమ్ హరఫీముసఖ్ఖల్ ..................................................................................

8) మద్ ఆరిజ్ లిస్సుకూన్ ..................................................................................

9) మద్ లీన్ ..................................................................................

## అభ్యాసాలు

**1. క్రింద ఇచ్చిన ఆయతుల బట్టి తజ్వీద్ నిబంధనలు వ్రాయండి.**

هَلۡ أَتَىٰكَ حَدِيثُ ٱلۡغَٰشِيَةِ ١ وُجُوهٞ يَوۡمَئِذٍ خَٰشِعَةٌ ٢
عَامِلَةٞ نَّاصِبَةٞ ٣ تَصۡلَىٰ نَارًا حَامِيَةٗ ٤ تُسۡقَىٰ مِنۡ عَيۡنٍ ءَانِيَةٖ ٥
لَّيۡسَ لَهُمۡ طَعَامٌ إِلَّا مِن ضَرِيعٖ ٦ لَّا يُسۡمِنُ وَلَا يُغۡنِي مِن جُوعٖ ٧
وُجُوهٞ يَوۡمَئِذٖ نَّاعِمَةٞ ٨ لِّسَعۡيِهَا رَاضِيَةٞ ٩ فِي جَنَّةٍ عَالِيَةٖ ١٠
لَّا تَسۡمَعُ فِيهَا لَٰغِيَةٗ ١١ فِيهَا عَيۡنٞ جَارِيَةٞ ١٢ فِيهَا سُرُرٞ مَّرۡفُوعَةٞ ١٣
وَأَكۡوَابٞ مَّوۡضُوعَةٞ ١٤ وَنَمَارِقُ مَصۡفُوفَةٞ ١٥ وَزَرَابِيُّ مَبۡثُوثَةٌ ١٦

**ఉపాధ్యాయులకు గమనిక :**

నిబంధనల ఉదాహరణలు పేర్కొనటానికి ఈ పేజీని ఉపాధ్యాయులు తిరిగి గమనించగలరు.

أَفَلَا يَنظُرُونَ إِلَى ٱلۡإِبِلِ كَيۡفَ خُلِقَتۡ ﴿١٧﴾ وَإِلَى ٱلسَّمَآءِ كَيۡفَ
رُفِعَتۡ ﴿١٨﴾ وَإِلَى ٱلۡجِبَالِ كَيۡفَ نُصِبَتۡ ﴿١٩﴾ وَإِلَى ٱلۡأَرۡضِ كَيۡفَ
سُطِحَتۡ ﴿٢٠﴾ فَذَكِّرۡ إِنَّمَآ أَنتَ مُذَكِّرٞ ﴿٢١﴾ لَّسۡتَ عَلَيۡهِم
بِمُصَيۡطِرٍ ﴿٢٢﴾ إِلَّا مَن تَوَلَّىٰ وَكَفَرَ ﴿٢٣﴾ فَيُعَذِّبُهُ ٱللَّهُ ٱلۡعَذَابَ
ٱلۡأَكۡبَرَ ﴿٢٤﴾ إِنَّ إِلَيۡنَآ إِيَابَهُمۡ ﴿٢٥﴾ ثُمَّ إِنَّ عَلَيۡنَا حِسَابَهُم ﴿٢٦﴾

# జవాబులు

అభ్యాసాలు 1

1. పారాయణం, ఉచ్చారణ, లక్షణాల
2. × ✓ ✓ ×


అభ్యాసాలు 2

(1) వాజిబ్. (2) 1. సున్నత్ 2. జాయిజ్ 3. వాజిబ్


(3) أعوذ باللّٰه من الشيطان الرجيم
بسم اللّٰه الرحمن الرحيم

అభ్యాసాలు 3

1.



م



ن

2. పెదాలు, నోటి గుండా రాజాలదు.

3. (ఎ) النَّاس (బి) ثُمَّ

అభ్యాసాలు 4

1.

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

2. ✓ ✓ ×

3.

| | |
|---|---|
| 1- ఇద్గామ్‌తో కూడిన గున్నహ్ | ﴿ رَسُولٌ مِّنَ ٱللَّهِ يَتۡلُواْ صُحُفًا مُّطَهَّرَةً ﴿٢﴾ ﴾ |
| 2- ఇజ్‌హార్ | ﴿ وَلَمۡ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدُۢ ﴿٤﴾ ﴾ |
| 3- గున్నహ్‌తో కూడిన ఇద్గామ్ | ﴿ وُجُوهٌ يَوۡمَئِذٍ نَّاعِمَةٌ ﴿٨﴾ ﴾ |
| 4- ఇజ్‌హార్ | ﴿ فَصَلِّ لِرَبِّكَ وَٱنۡحَرۡ ﴿٢﴾ ﴾ |
| 5- ఇజ్‌హార్ | ﴿ فَجَعَلَهُۥ غُثَآءً أَحۡوَىٰ ﴿٥﴾ ﴾ |
| 6- గున్నహ్ లేకుండా ఇద్గామ్ | ﴿ وَتَأۡكُلُونَ ٱلتُّرَاثَ أَكۡلًا لَّمًّا ﴿١٩﴾ ﴾ |

## అభ్యాసాలు 5

1.

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

2.

1- ఇఖ్ఫా – దాచటం
2- ఇజ్హార్ – స్పష్టంగా పలకటం
3- ఇఖ్లాబ్ – మార్పు చేయటం
4- ఇద్గామ్ – కలపటం

3.

1- ఇఖ్ఫా ﴿ وَوَضَعْنَا عَنكَ وِزْرَكَ ﴿٢﴾ ﴾
2- ఇజ్హార్ ﴿ وَأَمَّا مَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ ﴿٨﴾ ﴾
3- ఇఖ్ఫా ﴿ فَإِذَا فَرَغْتَ فَٱنصَبْ ﴿٧﴾ ﴾
4- ఇద్గామ్ గున్నహ్‌తో ﴿ تَبَّتْ يَدَآ أَبِى لَهَبٍ وَتَبَّ ﴿١﴾ ﴾
5- ఇఖ్లాబ్ ﴿ كَلَّا ۖ لَيُنۢبَذَنَّ فِى ٱلْحُطَمَةِ ﴿٤﴾ ﴾
6- ఇఖ్ఫా, ﴿ كَلَّا لَئِن لَّمْ يَنتَهِ لَنَسْفَعًۢا بِٱلنَّاصِيَةِ ﴿١٥﴾ ﴾ ఇఖ్లాబ్ ﴿ كَلَّا لَئِن لَّمْ يَنتَهِ لَنَسْفَعًۢا بِٱلنَّاصِيَةِ ﴿١٥﴾ ﴾

4.

(అ) عَنكَ وِزْرَكَ (ఆ) لَهَبٍ وَتَبَّ (ఇ) هُمَزَةٍ لُّمَزَةٍ (ఈ) مَنْ بَخِلَ (ఉ) أَنْعَمْتَ

## అభ్యాసాలు 6

1.

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

2.
(1) تَـرۡمِيهِم بِحِجَارَةٖ  (2) عَلَيۡهِمۡ طَيۡرًا  (3) إِلَيۡكُم مُّرۡسَلُونَ

3.
(1) 7. (2) 8. (3) 6. (4) 3. (5) 4. (6) 5. (7) 1. (8) 2.

4.
(1) ب  (2) أ هـ ع ح غ خ  (3) م  (4) يرملون  (5) ب  (6) 15.

5.
(1) గున్నహ్ మరియు షద్దహ్

(2) గున్నహ్

(3) మీమ్ మరియు గున్నహ్

## అభ్యాసాలు 7

1.
(1) 2. (2) 2. (3) 1. (4) 1. (5) 2. (6) 1. (7) 3. (8)1. (9) 3. (10) 3. (11) 3.

2.
(1) إِذ ظَّـلَمُوٓاْ  (2) بَل رَّفَعَهُ ٱللَّهُ  (3) وَقَد دَّخَلُواْ

3.
2, 1, 3.

### అభ్యాసాలు 8

1.

| لام الشمسية | لام القمرية |
|---|---|
| الصمد | الوسواس |
| الناس | الخناس |
| النفاثات | الجنة |
| الضحى | الكوثر |
| الشمس | البلد |
| الليل | الأولى |
| | القمر |

2.

( الكوثر ) పదంలో లామ్ ఖమరియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇజ్‌హార్.
( الأبتر ) పదంలో లామ్ ఖమరియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇజ్‌హార్.
( الشتاء ) పదంలో లామ్ షమ్సియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇద్‌గామ్.
( الصيف ) పదంలో లామ్ షమ్సియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇద్‌గామ్.
( البيت ) పదంలో లామ్ ఖమరియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇజ్‌హార్.
( الذي ) పదంలో లామ్ షమ్సియ్యహ్‌గా పిలవబడుతుంది. దాని నిబంధన ఇద్‌గామ్.

3.

(1) رِحْلَةَ ٱلشِّتَآءِ (2) رَبَّ هَٰذَا ٱلْبَيْتِ

4.

(أ) (ب) ت ث (ج) (ح) (خ) د ذ ر ز
س ش ص ض ط ظ (ع) (غ) (ف) (ق) ك
ل (م) ن (ه) (و) (ي)

### అభ్యాసాలు 9

1.

(1) మద్ అస్‌లీ తబీయి. (2) మద్ అస్‌లీ తబీయి. (3) మద్ అస్‌లీ తబీయి. (4) మద్ ఇవజ్. (5) మద్ ఇవజ్. (6) మద్ సిలహ్ సుగ్రా. (7) మద్ బదల్.

2.

(1) بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ (2) فِي دِينِ ٱللَّهِ أَفْوَاجًا

(3) أَلَمْ نَجْعَل لَّهُۥ عَيْنَيْنِ (4) ءَامَنَ ٱلرَّسُولُ

## అభ్యాసాలు 10

1.

(1) ( به ) పదంలో మద్ నిబంధన 2,4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ సిలహ్ కుబ్రా.
(2) ( بلى ) పదంలో మద్ నిబంధన 2,4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ మున్‌ఫసిల్.
(3) ( ماء ) పదంలో మద్ నిబంధన 4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ ముత్తసిల్ .
(4) ( إلى ) పదంలో మద్ నిబంధన 2,4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ మున్‌ఫసిల్.
(5) ( جاء ) పదంలో మద్ నిబంధన 4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ ముత్తసిల్.
(6) ( يره ) పదంలో మద్ నిబంధన 2,4 లేదా 5 హరకాత్‌లు, ఎందుకంటే అది మద్ సిలహ్ కుబ్రా.

## అభ్యాసాలు 11

1.

(1) మద్ లాజిమ్ కలిమి ముసఖ్ఖల్. 6 హరకాత్‌లు
(2) మద్ ఆరిజ్ లిస్సుకూన్. 2, 4 లేదా 6 హరకాత్‌లు
(3) మద్ మున్‌ఫసిల్. 2, 4 లేదా 5 హరకాత్‌లు
(4) మద్ ముత్తసిల్. 4 లేక 5 హరకాత్‌లు
(5) మద్ లాజిమ్ కలిమి ముఖఫ్ఫఫ్. 6 హరకాత్‌లు.

2.

(1) جَآءَتِ
(2) وَأُمِّهِۦ
(3) ٱلصَّآخَّةُ
(4) أَخِيهِ
(5) فَإِذَا

3.

(1) మద్ లాజిమ్ హరఫీ ముసఖ్ఖల్. 6 హరకాత్‌లు.
(2) మద్ ఇవజ్. 2 హరకాత్‌లు.
(3) మద్ ఆరిజ్ లిస్సుకూన్. 2 హరకాత్‌లు.
(4) మద్ మున్‌ఫసిల్. 2, 4 లేదా 5 హరకాత్‌లు.

4.

(1) طَّآئِفَةٌ

(2) فِيٓ أَنفُسِهِمۡ

(3) وَثَاقَهُۥٓ أَحَدٌ

(4) ءَآلۡـَٰٔنَ

(5) ٱلضَّآلِّينَ

(6) قٓ ۚ - صٓ ۚ

(7) الٓمٓ

(8) تَعۡلَمُونَ


(9) قُرَيۡشٍ


# Notes


# Notes


# Notes

# MORE OTHERS




IPB Islam Presentation Bookshop مكتبة
دار التعريف بالإسلام

مكتبة وقفية ريعها لجمعية النجاة الخيرية
+965 24713873 +965 97551007
ipbbookshop ipbbookshop
ipbbookshop@gmail.com

جمعية النجاة الخيرية

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

# తజ్వీద్

## సులభ శైలిలో

## التجويد المُيسر

రెండవ భాగం

97266676









School Section Advanced Curriculum

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

جمعية النجاة الخيرية

# తజ్వీద్

## సులభ శైలిలో

## التجويد الميسر

## రెండవ భాగం

విద్యా విభాగం
నూతన పాఠ్య ప్రణాళిక

ప్రథమ ముద్రణ 1436 / 2015

All rights reserved. No part of this book may be reproduced or transmitted in any form or by any means, electronic or machanical, including photocopying, recording, or by any information storage and retrieval system, without written permission from the Publisher.

**రచన / కూర్పు : ముర్షిదా రజాఖ్**
అధిపతి: అరబ్బేతరులకు అరబీ శిక్షణా విభాగం
ఇంగ్లీషు అకాడమీ

**పర్యవేక్షణ: లతీఫా ఎస్. అల్ సయీద్**
అధిపతి: స్కూల్ విభాగం
ఇస్లామ్ ప్రెజెంటేషన్ కమిటీ
మహిళా విభాగం

## అనువాదం

సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ
షేక్ హబీబుర్రహ్మాన్ జామయీ

### ప్రత్యేక కృతజ్ఞతలు

**సాలెహా ఆలమ్‌గీర్,** ధర్మసేవకురాలు
ఇస్లామ్ ప్రెజెంటేషన్ కమిటీ
మహిళా విభాగం

**మారియ రోజరియా తినమిసన్ (షైమా దిఅబ్)**
కార్యదర్శి: స్కూల్ విభాగం
ఇస్లామ్ ప్రెజెంటేషన్ కమిటీ
మహిళా విభాగం

# ముందుమాట

సమస్త స్తోత్రాలు అల్లాహ్ కొరకే. సమస్త మానవాళికి కారుణ్య కడలిగా పంపబడిన దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పై శాంతి కురియుగాక!

ఖుర్ఆన్ దైవ వాక్కు. ఖుర్ఆన్ పఠనం ఓ ఆరాధన. దీని ద్వారా ఒక ముస్లిం చాలా తేలికగా అనంతమైన పుణ్య ఫలాల్ని సముపార్జించుకోగలడు.

ఖుర్ఆన్ పారాయణం చేయటం ప్రతి ముస్లింపై ఉన్న తప్పనిసరి బాధ్యత. కాబట్టి ముస్లింలు సరిఅయిన రీతిలో ఖుర్ఆన్ పారాయణం చేసేందుకు తజ్వీద్ నియమాలను పాటించటానికి తగు జాగ్రత్త తీసుకోవాలి.

ప్రతి అక్షరాన్ని దాని నియమబద్ధంగా సరిఅయిన ఉచ్చారణతో ఖుర్ఆన్ పారాయణం చేయడంలో పారాయణకర్త ప్రావీణ్యత సంపాదించాలన్నదే తజ్వీద్ శాస్త్ర ముఖ్యోద్దేశం.

తజ్వీద్ రెండవ భాగాన్ని సమర్పిస్తున్నందుకు ఐ.పి.సి స్కూల్ విభాగం తనకు దక్కిన గౌరవంగా భావిస్తోంది. అరబీ మాతృభాష కాని ముస్లింలు, నవ ముస్లింలు వారి ఖుర్ఆన్ పారాయణాన్ని వృద్ధి చేసుకోవాలన్నదే ఈ పుస్తక సమర్పణ ముఖ్యోద్దేశం.

**"తజ్వీద్ - సులభశైలిలో"** అనే పుస్తకం రెండవ భాగం ఒక మంచి ప్రారంభం. తజ్వీద్ నేర్చుకునే వారికి ఈ పుస్తకం చక్కగా ఖుర్ఆన్ పారాయణం చేయడానికి దోహదకారిగా తోడ్పడుతుంది.

ఇది ముస్లింలందరికీ మార్గదర్శకం కావాలని, ఇది మాకు శుభాశీస్సులుగా మారాలని పరమ పవిత్రుడైన అల్లాహ్‌ను వేడుకుంటున్నాం.

**స్కూల్ విభాగం**
**ఇస్లాం ప్రజెంటేషన్ కమిటి**

# విషయ సూచిక


| | |
|---|---|
| **అక్షరాల ఉచ్చారణ మూలస్థానాలు** | 11 |
| అభ్యాసాలు - 1 | 12 |
| **ఉచ్చారణ స్థానాలు - వివరంగా** | 13 |
| అభ్యాసాలు - 2 | 14 |
| అష్షఫతాన్ (ఓష్ట్యాలు = పెదాలు) | 15 |
| అభ్యాసాలు - 3 | 16 |
| అల్ ఖైషూమ్ (అనునాసికములు) | 17 |
| అభ్యాసాలు - 4 | 18 |
| అల్ లిసాన్ (తాలవ్యాలు = దవడలు, నాలుక ద్వారా పలకబడేవి) | 19 |
| అభ్యాసాలు - 5 | 24 |

**అక్షరాల లక్షణాలు** 28

వ్యతిరేకత గల లక్షణాలు 29

వ్యతిరేకత లేని లక్షణాలు 33

అభ్యాసాలు – 6 36

**అత్ తఫ్ఖీమ్, అత్ తర్ఖీఖ్** 41

(భారమైనవి, తేలికైనవి)
అభ్యాసాలు – 7 44

**ఖుర్ఆన్‌లో విరామ చిహ్నాలు** 47

(పూర్తి విరామం / కొద్దిపాటి విరామం)
అభ్యాసాలు – 8 50

**సూరాల ప్రారంభ అక్షరాలు**
(హురూఫ్ ముఖత్తఆత్) 52

అభ్యాసాలు – 9 55

**జవాబులు** 56

# అక్షరాల ఉచ్చారణా స్థానాలు

## (మఖారిజుల్ హురూఫ్)

**మఖారిజ్** (ఉచ్చారణా స్థానాలు): ఇది మఖ్రజ్‌కు బహువచనం. ఉచ్చారణ ఎక్కణ్ణుంచి వెలువడుతుందో దానిని మఖ్రజ్ అంటారు.

**ఉచ్చారణ ప్రధానంగా అయిదు మూల స్థానాల నుంచి వెలువడుతుంది.**


1. అల్ జౌఫ్ ( నోరు, గొంతులోని ఖాళీ స్థలం. )

2. అల్ హలఖ్ (గొంతు)

3. అష్షఫతాన్ (పెదవులు)

4. అల్ ఖైషూమ్ (నాసిక ద్వారం)


5. అల్ లిసాన్ (నాలుక)




పైన పేర్కొన్న ఐదు మూలస్థానాల్లో నుంచి 17 అక్షరాలు వెలువడతాయి.

# అభ్యాసాలు - 1

**1. క్రింద ఇచ్చిన పటంలో ప్రధాన ఉచ్చారణా స్థానాలను గదుల్లో వ్రాయండి.**



**2. క్రింది వాటిని జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| ఎ. | అల్ జౌఫ్ | (      ) | నాసిక, నోరు మధ్యస్థానం |
| బి. | అల్ ఖైషూం | (      ) | నాసిక చుట్టూ ఉన్న భాగం |
| సి. | అల్ హలఖ్ | (      ) | నోరు, గొంతులోని ఖాళీ స్థలం. |


**3. క్రింద పేర్కొన్న ఖాళీలలో సరిఅయిన సంఖ్యను వ్రాయండి.**

ప్రధాన ఉచ్చారణ స్థానాల సంఖ్య ..........................................................................

మరియు పాక్షిక ఉచ్చారణా స్థానాల సంఖ్య ...............................................................

## ఉచ్చారణా స్థానాలు - వివరంగా

**1. అల్ జౌఫ్ الجوف** : నోరు, గొంతులోని ఖాళీ స్థలం. అల్ జౌఫ్ స్థానం నుంచే మూడు మద్ అక్షరాల ఉచ్చారణా స్థానాలున్నాయి. ( ا، و، ي )





**2. అల్ హలఖ్ الحلق** **(కంఠం) : ఇందులోని ఆరు అక్షరాలు పలికే మూడు ఉచ్చారణా స్థానాలున్నాయి.**

1. اقصى الحلق (అట్టడుగు గొంతు భాగం) : ఈస్థానం నుంచి రెండక్షరాలు వెలువడతాయి. ( ا، هـ )

2. وسط الحلق (గొంతు మధ్యస్థ భాగం) ఈ స్థానం నుంచి రెండు అక్షరాలు వెలువడతాయి. ( ع، ح )


3. ادنى الحلق గొంతుకి, (నోటికి అతి దగ్గరగా ఉన్న స్థానం). రెండు అక్షరాలు ఇదే స్థానం నుంచి వెలువడతాయి. ( غ، خ )




**ఉపాధ్యాయులకు గమనిక :**
అక్షరం యొక్క ఉచ్చారణా స్థానాన్ని గ్రహించడానికి దానికి ముందు అలిఫ్ అక్షరాన్ని చేర్చి ఉచ్చారణా అక్షరాన్ని సుకూన్‌తో పలుకబడుతుంది. ఉదాహరణ: أم أخ

## అభ్యాసాలు - 2

**1. చిత్రపటంలో క్రింద తెలిపిన అక్షరాలను వాటి ఉచ్చారణా స్థానాల్లో వ్రాయండి.**



**2. క్రింది వాటిలో సరిఅయిన వాక్యాలను 'టిక్' (√), (X) చేయండి.**

ఎ. అల్ జౌఫ్ స్థానం నుంచి మద్ అక్షరాలు వెలువడతాయి. ( )

బి. خ ، غ అక్షరాలు గొంతుకు, నోరుకు సమీప స్థానం (అద్‌నల్ హలఖ్) నుంచి వెలువడతాయి. ( )

సి. ح ، ع అక్షరాలు గొంతులోని అట్టడుగు స్థానం (అఖ్‌సల్ హలఖ్) నుంచి వెలువడతాయి. ( )

డి. ـه ، ء అక్షరాలు గొంతు మధ్యస్థ స్థానం (వస్‌తల్ హలఖ్) నుంచి వెలువడతాయి. ( )


ఇ. అల్ జౌఫ్ స్థానంలో మూడు ఉచ్చారణా (మఖారిజ్) స్థానాలున్నాయి. ( )

ఎఫ్. గొంతు నుంచి ఆరు అక్షరాలు పలక బడతాయి. ( )


**3. అష్షఫతాన్ الشفتان (ఓష్ఠ్యములు-పెదవులు) : పెదాల ద్వారా రెండు ఉచ్చారణా స్థానాలున్నాయి. వాటి ద్వారా నాలుగు అక్షరాలు వెలువడతాయి. (ف ، م ، ب ، و)**

**1. రెండు పెదాల మధ్య నుండి వెలువడే అక్షరాలు : ( م ،ب ،و )**


(ఉచ్చారణ స్థానాలను
గుండ్రంగా చుట్టండి)



(م)



(ب)



(و)


రెండు పెదాలు మూయడం వలన శబ్దం నాసిక (ముక్కు) ద్వారా వెలువడుతుంది

రెండు పెదాలు గట్టిగా మూయడం వలన 'బ' అక్షరం వెలువడుతుంది.

రెండు పెదాల మధ్య వృత్తం లాగా ఏర్పడటం వలన సుదీర్ఘంగా పలకబడని 'వావ్' వెలువడుతుంది.

**2. క్రింది పెదవి, పై దంతాల కొనల ద్వారా (ف) అక్షరం వెలువడుతుంది.**

క్రింది పెదవి లోపలి భాగం, పై రెండు ముందు దంతాల కొనల ద్వారా వెలువడే అక్షరం (ف)



(ف)


**ఉపాధ్యాయులకు గమనిక :**


విద్యార్థులు ఉచ్చారణా స్థానాన్ని గుండ్రంగా చుట్టాలి.


## అభ్యాసాలు - 3


**1. క్రింద తెలిపిన అక్షరాలు, అవి వెలువడే స్థానాలను ఆయా చిత్రపటాల క్రింద వ్రాయండి.**


| | | | | |
|---|---|---|---|---|
| మద్ రహిత و | ف | م | ب | మద్ సహిత ا ، و ، ي |











**2. క్రింది వాక్యాలను పలికేటప్పుడు పెదాలు కదిలించకపోవడానికి గల కారణాలను తెలుపగలారా?**


1. తౌహీద్ వాక్యం : లా ఇలాహ ఇల్లల్లాహ్ لَآ إِلَٰهَ إِلَّا ٱللَّهُ
2. క్రింద తెలిపిన కవితా మాల

قطعنا على قطع القطا قطعَ ليلة          سراعا على الخيل العتاق اللاحق


**4. అల్ ఖైషూమ్ :** الخيشوم (నాసికా మార్గం ) – ఇది నోటిని, నాసికను కలిపే స్థానం.
గున్నహ్ ఈ స్థానం నుంచే వెలువడుతుంది. ఈ శబ్దం రెండు అక్షరాలను తెలుపుతుంది

(ن)

అల్ ఖైషూం



(م)




## అభ్యాసాలు - 4


**1. తప్పు (    ), ఒప్పు (    ) లను టిక్ చేయండి.**

1. అల్ ఖైషూమ్ (నాసిక ద్వారం) లో రెండు ఉచ్చారణా స్థానాలున్నాయి (    )
2. కేవలం అల్ గున్నహ్ మాత్రమే అల్ ఖైషూమ్ స్థానం నుంచి వెలువడుతుంది. (    )
3. అల్ ఖైషూమ్: లోపలి నుండి నాసికను మరియు నోరును కలిపే ప్రదేశం (    )
4. నాసిక ద్వారా 'నూన్' మరియు 'మీమ్' అనే రెండక్షరాలు వెలువడతాయి. (    )

**2. క్రింది చిత్రపటంలో అల్ ఖైషూమ్ స్థానాన్ని గుర్తు పెట్టండి.**




**5. అల్ లిసాన్ :** اللسان (నాలుక) : 18 అక్షరాలకు గాను 10 ఉచ్చారణ స్థానాలున్నాయి. ఈ పది స్థానాలు నాలుగు ప్రదేశాలలో ఉన్నాయి. అవి:




| | | | |
|---|---|---|---|
| ఎ. | اقصى اللسان | గొంతుకు ఆనుకొనివున్న నాలుక అట్టడుగు స్థానం | ( ق، ك ) |
| బి. | وسط اللسان | నాలుక మధ్యస్థభాగం | ( ش، ج، ي ) |
| సి. | حافة اللسان | నాలుక అంచు | ( ض، ل ) |
| డి. | طرف اللسان | నాలుక కొనభాగం (మిగిలిన పదకొండు అక్షరాలు) | |


ఎ. اقصى اللسان నాలుక అట్టడుగు ప్రదేశం – ఇందులో రెండు స్థానాలుంటాయి.

1. నాలుక అడుగు స్థానం అంటే నోటిలోపలి పై కప్పుకు అభిముఖ స్థానం నుంచి వెలువడే అక్షరం (ق)



(ق)


2. (ق) అక్షరం ఉచ్చరించబడే స్థానం తర్వాత నోటి మధ్య భాగం నుంచి (ك) అక్షరం వెలువడును.




(ك)

బి. وسط اللسان నాలుక మధ్యస్థ భాగం


1. (ج، ش، ي) ఈ మూడు అక్షరాలు నాలుక మధ్యస్థ భాగం అంటే నోటి లోపలి భాగం పై కప్పుకు అభిముఖంగా ఉన్న స్థానం నుంచి వెలువడతాయి.



(ي)



(ش)




(ج)

(ఉచ్చారణా స్థానాలను
గుండ్రంగా చుట్టండి)

### సి. حافة اللسان నాలుక అంచు.


ఈ స్థానం నుంచి రెండు అక్షరాలు వెలువడతాయి (ض، ل)

(ض) పై భాగపు దంతాలకు అభిముఖంగా నాలుక కుడి లేక ఎడమ భాగం అంచు నుంచి ఈ అక్షరం ఉచ్చరించబడును. అయితే ఇది నాలుక రెండు అంచుల నుంచీ పలకబడే ఆస్కారముంది.



(ض)

(ل) చిగుళ్ళకు అభిముఖంగా ఉన్న నాలుక అంచుల ద్వారా ఇది ఉచ్చరించబడును.




(ل)

(ఉచ్చారణ స్థానాన్ని
గుండ్రంగా చుట్టండి)

### డి. طرف اللسان నాలుక కొన భాగం


ఇందులో పదకొండు అక్షరాలకు ఐదు ఉచ్చారణా స్థానాలున్నాయి. అవి:

(ن) మునిపళ్ళకు అభిముఖంగా ఉన్న చిగుళ్ళకు తాకబడి ఇది నాలుక చివరి భాగం నుంచి వెలువడుతుంది. అంటే 'లామ్' అక్షరం ఉచ్చరించబడే స్థానానికి కొంచెం క్రింది భాగం నుంచి ఉచ్చరించబడును.




(ن)

(ر) ఇది నాలుక కొన భాగం నుంచి, పై భాగపు మునిపళ్ళ చిగుళ్ళ స్థానం నుంచి వెలువడును.




(ر)

(د ،ت ،ط) మని పళ్ళ మూల స్థానాన్ని తాకుతూ నాలుక కొన భాగం నుంచి వీటి ఉచ్చారణ జరుగును.




(ط)




(د ، ت)

(ذ ،ث ،ظ) : ఈ అక్షరాలను నాలుక అంచు మరియు పై మునిపళ్ళ మధ్య నుంచి ఉచ్ఛరించడం జరుగును.




(ث ، ذ)




(ظ)


(س ،ز ،ص) నాలుక కొన భాగంతో క్రింది దవడ మునిపళ్ళ మధ్యస్థ పలక స్థానం నుంచి ఈ మూడు అక్షరాలు వెలువడతాయి.



(ز ، س)




(ص)


ముక్కు
మెత్తని పలక
గట్టి పలక
అల్ ఖైషూమ్
ق
ك
ج ش ي
మధ్యభాగం
వెనుక భాగం
నాలుక అంచు
ب م و
ف
నాలుకు కొన
ض
ل
غ خ
ع ح
గొంతు
అల్ జౌఫ్
ء ه
పెదవి

# ఉచ్చారణ స్థానాలు

## అభ్యాసాలు - 5

**1.** వివిధ ఉచ్చారణా స్థానాలను తగిన అక్షరాలతో పూరించండి.



**2.** క్రింద తెలిపిన కవితా పంక్తిని చదివినప్పుడు, నాలుక కదలదు. కారణం ఏమిటో మీరు తెలుపగలరా?

آب همي وهم بي أحبابي          همهم ما بهم وهمي ما بي

**3. రంగులతో నింపండి.**

- నాలుక మధ్య భాగం నుంచి వెలువడే అక్షరాలు – ఆరెంజ్
- నాలుక అంచు ద్వారా ఉచ్ఛరించబడే అక్షరాలు – బ్రౌన్
- నాలుక పై కొన భాగం నుంచి వచ్చే అక్షరాలు – పింక్
- పెదవుల ద్వారా వచ్చే అక్షరాలు ఒకటి లేదా రెండు పెదవుల ద్వారా వచ్చే అక్షరాలు – బ్లూ
- గొంతు నుంచి వచ్చే అక్షరాలు – గ్రీన్

| | | | | |
|---|---|---|---|---|
| ج | ث | ت | ب | أ |
| ر | ذ | د | خ | ح |
| ض | ص | ش | س | ز |
| ف | غ | ع | ظ | ط |
| ن | م | ل | ك | ق |
| | ي | و | هـ | |

4. క్రింది సూరాలను సరిఅయిన ఉచ్చారణ (మఖారిజ్) తో పారాయణం చేయండి.

## سُورَةُ الفِيلِ

آياتها ٥ — ترتيبها ١٠٥

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

أَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِأَصْحَٰبِ ٱلْفِيلِ ١ أَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ
فِى تَضْلِيلٍ ٢ وَأَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا أَبَابِيلَ ٣ تَرْمِيهِم
بِحِجَارَةٍ مِّن سِجِّيلٍ ٤ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍ ٥

## سُورَةُ المَاعُونِ

آياتها ٧ — ترتيبها ١٠٧

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

أَرَءَيْتَ ٱلَّذِى يُكَذِّبُ بِٱلدِّينِ ١ فَذَٰلِكَ ٱلَّذِى
يَدُعُّ ٱلْيَتِيمَ ٢ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ ٱلْمِسْكِينِ ٣
فَوَيْلٌ لِّلْمُصَلِّينَ ٤ ٱلَّذِينَ هُمْ عَن صَلَاتِهِمْ سَاهُونَ
٥ ٱلَّذِينَ هُمْ يُرَآءُونَ ٦ وَيَمْنَعُونَ ٱلْمَاعُونَ ٧

## سُورَةُ القَارِعَةِ

ترتيبها ١٠١ — آياتها ١١

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

ٱلۡقَارِعَةُ ﴿١﴾ مَا ٱلۡقَارِعَةُ ﴿٢﴾ وَمَآ أَدۡرَىٰكَ مَا ٱلۡقَارِعَةُ
﴿٣﴾ يَوۡمَ يَكُونُ ٱلنَّاسُ كَٱلۡفَرَاشِ ٱلۡمَبۡثُوثِ ﴿٤﴾
وَتَكُونُ ٱلۡجِبَالُ كَٱلۡعِهۡنِ ٱلۡمَنفُوشِ ﴿٥﴾ فَأَمَّا
مَن ثَقُلَتۡ مَوَٰزِينُهُۥ ﴿٦﴾ فَهُوَ فِي عِيشَةٖ رَّاضِيَةٖ
﴿٧﴾ وَأَمَّا مَنۡ خَفَّتۡ مَوَٰزِينُهُۥ ﴿٨﴾ فَأُمُّهُۥ هَاوِيَةٞ
﴿٩﴾ وَمَآ أَدۡرَىٰكَ مَا هِيَهۡ ﴿١٠﴾ نَارٌ حَامِيَةُۢ ﴿١١﴾

## سُورَةُ النَّاسِ

ترتيبها ١١٤ — آياتها ٦

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

قُلۡ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ﴿١﴾ مَلِكِ ٱلنَّاسِ ﴿٢﴾ إِلَٰهِ
ٱلنَّاسِ ﴿٣﴾ مِن شَرِّ ٱلۡوَسۡوَاسِ ٱلۡخَنَّاسِ ﴿٤﴾ ٱلَّذِي
يُوَسۡوِسُ فِي صُدُورِ ٱلنَّاسِ ﴿٥﴾
مِنَ ٱلۡجِنَّةِ وَٱلنَّاسِ ﴿٦﴾

# అక్షరాల లక్షణాలు, స్వభావాలు
# సిఫాత్ అల్ హురూఫ్

**'సిఫాత్'** అనేది 'సిఫహ్'కు బహువచనం. 'సిఫహ్' అంటే వివరణ లేక లక్షణం. ఇక్కడ ప్రతి అక్షరం ఇతర అక్షరాలకి మధ్య గల తేడాను  తెలుపడానికి తన ప్రత్యేక లక్షణాలతో తెలుపబడింది. మరీ ముఖ్యంగా పోలికవున్న అక్షరాలు. ప్రతి అక్షరానికి ఒకే ఉచ్చారణ ఉంటుంది. కాని దీనికి కనీసం అయిదు లక్షణాలుంటాయి. అత్యధికంగా ఒక అక్షరానికి ఏడు లక్షణాలు ఉండటం కూడా  సంభవమే.

**లక్షణాలు (సిఫాత్) రెండు రకాలు :**

1. **శాశ్వత లక్షణాలు :** ఇవి నిరంతరం అక్షరాన్ని అంటి పెట్టుకుని ఉంటాయి.
2. **తాత్కాలిక లక్షణాలు :** ఇవి కొన్ని సందర్భాల్లోనే సంభవిస్తాయి. సాధారణంగా వీటిని తజ్‌వీద్ నిబంధనల్లో చర్చించటం జరిగింది.

## శాశ్వత లక్షణాల వర్గీకరణ

**వ్యతిరేకత గల 10 లక్షణాలు**

| లక్షణం | | దాని వ్యతిరేకత | |
|---|---|---|---|
| బిగ్గరగా | الجهر | మెల్లగా | الهمس |
| మృదువుగా | الرخاوة | ఒత్తి పలకడం | الشدة |
| క్రిందికి | الإستفال | పైకి | الإستعلاء |
| తెరచి | الإنفتاح | మూసి | الإطباق |
| క్లిష్ట | الإصمات | సులభ | الإذلاق |

**వ్యతిరేకత లేని 7 లక్షణాలు**

| | |
|---|---|
| ఈల | الصفير |
| దీర్ఘమైన | الإستطالة |
| కంపనం | القلقلة |
| మృదువైన, తేలికైన | اللين |
| వాలివుండుట | الإنحراف |
| పునరుక్తత | التكرار |
| విస్తారమైన | التفشي |

### మొదటిది : వ్యతిరేకంగా ఉన్న లక్షణాలు

శ్వాస వదలడం, ఆపి ఉంచడాన్ని బట్టి అరబీ అక్షరాలు విభజించబడతాయి. అవి:

**الهمس**

ధ్వని తంత్రులు ఒకటి మరొకదానికి మధ్య దూరం ఉండటం వల్ల శ్వాస వెలవడటం.

ఈ లక్షణం గల అక్షరాలు 10.
అవి క్రింది వాక్యంలో ఉన్నాయి.

( فحثه شخص سكت )

**الجهر**


ధ్వని తంత్రులు ఒకటి మరొకదానికి దగ్గరగా ఉండటం వల్ల శ్వాస వెలవడకుండా ఉండటం.

హమ్స్ అక్షరాలను మినహా మిగతా అరబీ అక్షరాలన్నీ ఇలాంటి లక్షణాలను కలిగి ఉన్నాయి.

(19 అక్షరాలు)

క్రింది చిత్రపటంలో చూపినట్లు (ذ) అక్షరం ఉచ్చరించేటప్పుడు ధ్వని తంత్రులు ఒకటి మరొకదానితో దగ్గరగా ఉంటాయి.

(ذ) అక్షరం పలికేటప్పుడు ధ్వని తంత్రులు ఒకటి మరొకదానితో చేరువైపోతాయి.



## ధ్వని బిగింపు లేక వెలువరింపును బట్టి అరబీ అక్షరాల విభజన

### الشدة

ఉచ్చారణ స్థానం మూసుకుపోవడం వల్ల అక్షరాన్ని పలికేటప్పుడు ధ్వని బిగింపు ఏర్పడటం.

ఇలాంటి లక్షణాలున్న అక్షరాలు 8.

క్రింది పదబంధంలోఉన్నాయి.

( أجد قط بكت )

### الرخاوة

ఉచ్చారణ స్థానం కాసింత తెరవబడి ఉండటం వల్ల అక్షరాన్ని పలికేటప్పుడు ధ్వని వెలువరింపు ఏర్పడటం. .

షిద్దహ్ తవస్సుత్ లక్షణాలు మినహా ఇలాంటి లక్షణాలు అరబీలో పదహారు అక్షరాలకు ఉన్నాయి.

(16 అక్షరాలు)

### التوسط

ఇది ధ్వని వెలవరింపు మరియు బిగింపుకి మధ్యస్థ స్థితి.

ఇలాంటి లక్షణాలున్న 5 అక్షరాలు క్రింది పదబంధంలో ఉన్నాయి.

( لن عمر )

## నాలుక స్థానాన్ని బట్టి అరబీ అక్షరాల విభజన

### الإستعلاء

అక్షరాన్ని ఉచ్ఛరించేటప్పుడు
నాలుకను నోటి పై కప్పుకు
ఆనేలా చేయటం

ఇలాంటి లక్షణాలున్న
అక్షరాలు 7
క్రింది పదబంధంలోఉన్నాయి.

خص ضغط قظ

### الإستفال

అక్షరాన్ని ఉచ్ఛరించేటప్పుడు నాలుకను
నోటి అడుగు భాగానికి చేర్చడం.

ఇలాంటి లక్షణాలు కలిగివున్న
మిగతా అరబీ అక్షరాలు
(22 అక్షరాలు)

## ఉచ్చారణ సమయంలో నాలుక పై దవడకు సమీపించే లేదా సమీపించని లక్షణాలున్న అక్షరాల విభజన

### الإطباق

నాలుకకు అభిముఖంగా ఉన్న
పై దవడకు ఆన్చడం

ఇలాంటి లక్షణాలున్న
అక్షరాలు 4 ఉన్నాయి.

ط ظ ص ض

### الإنفتاح

నాలుకను పై దవడకు ఎడంగా ఉంచి
పలకడం.

మిగతా అరబీ అక్షరాలు ఇలాంటి
లక్షణాలు కలిగివున్నవి
(25 అక్షరాలు)

## తేలికగా పలుకబడే లేదా పలుకబడని అరబీ అక్షరాల విభజన

| الإذلاق | الإصمات |
|---|---|
| నాలుక కొన, పెదవుల నుంచి ధారాళంగా పలుకబడే అక్షరాలు<br><br>ఇలాంటి లక్షణాలున్న అక్షరాలు క్రింది పదబంధంలో ఉన్నాయి.<br>فر من لب | నోటి నుంచి మరియు గొంతు నుంచి భారంగా వెలువడే అక్షరాలు.<br><br>ఇలాంటి లక్షణాలు కలిగిన ఉన్న మిగతా అరబీ అక్షరాలు (22 అక్షరాలు) |

# రెండవది: విరుద్ధ లక్షణాలు లేని అక్షరాలు

1. الصفير : పక్షి శబ్దం లాంటి శబ్దం. ఇలాంటి లక్షణాలున్న అక్షరాలు (ز، س، ص) వీటిలో (ز) అక్షరంలో మరింత స్పష్టంగా ఈల శబ్దం వెలువడుతుంది.

2. القلقلة : సుకూన్‌తో కలిపి ఉచ్చరించేటప్పుడు ఇలాంటి అక్షరాలు ప్రకంపనాన్ని కలిగిస్తాయి. ఇలాంటి 5 అక్షరాలు ఈ పదబంధంలో ఉన్నాయి. قطب جد

3. اللين : ఉచ్చారణలో ఎలాంటి కష్టం లేకుండా వెలువడే అక్షరం (و) లేదా (ي) ఇవి ఫతహ్ తర్వాత సుకూన్‌తో కూడి ఉంటాయి.

4. الإنحراف : అక్షరం తన స్థానం నుంచి నాలుక కొన బాగం వైపునకు మళ్ళి ఉండటం. ( ل ) మరియు ( ر )

5. التكرار : ఇది (ر) వరకే పరిమితం. దీని ఉచ్చారణలో నాలుక కంపిస్తుంది. అయితే నాలుకను కంపించకుండా నియంత్రిస్తే సరి అయిన ఉచ్చారణ వెలువడగలదు.

6. التفشي : ( ش ) అక్షరాన్ని ఉచ్ఛరించేటప్పుడు గాలిని నోటి నిండా వ్యాపింపచేయటం.

7. الإستطالة : శబ్దాన్ని నాలుక ముందు నుంచి దాని చివరి వరకు పొడిగించుట ( ض ) అక్షరం ఇలాంటి లక్షణాన్ని కలిగివుంది. ఈ అక్షరం సుకూన్‌తో పాటు వచ్చినప్పుడు ఈ లక్షణాన్ని గుర్తించవచ్చు.

ఉదాహరణ: يضرب، يضحكون

## ఉపాధ్యాయులకు గమనిక:

విద్యార్థులు గమనించవలసిన విషయం ఏమిటంటే, ప్రతి అక్షరం ఒకే ఉచ్చారణ కలిగి ఉంటుంది. కనీసం ఐదు లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి ఒకదాని పిదప మరొకటి ప్రతి అక్షరానికి అవి వర్తిస్తాయి. ఉదా:
( ت .) అక్షరం నాలుక పై కొన భాగం నుంచి, పై భాగపు ముని పళ్ళ మూలం నుంచి వెలువడుతుంది.

### ఇది అయిదు లక్షణాలు కలిగివున్నది :

అల్ఇస్మాత్ : ( ت ) అక్షరం నోటి లోపలి నుంచి వెలువడుతుంది. నాలుక కొన నుంచి గాని, పెదవుల నుంచి గాని వెలువడదు. కాబట్టి ఇది కొంచెం క్లిష్టమైనదే.

అల్ జహ్ర్ : ఇది పూర్తిగా ఉచ్చారణపై ఆధారపడి ఉంది.

అల్ ఇన్ఫితాహ్ : పై దవడల నుంచి నాలుక విడదీయబడుతుంది.

అల్ఇన్హిరాఫ్ : నాలుక నోటి అడుగు భాగానికి వంచబడును.

అస్సఫీర్ : ఈ అక్షరం ఉచ్చారణలో శ్వాస వెలువడుతుంది. ( ت ، ك ) అక్షరాల శబ్దం వచ్చేటప్పుడు జాగ్రత్తపడాలి. ఎందుకంటే ఇవి శక్తిమంతంగా వెలువడతాయి.

# అక్షరాల లక్షణాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ا | అల్ జహ్ర్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ب | అల్ జహ్ర్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ఇజ్లాఖ్ | అల్ఖల్ఖలహ్ | |
| ت | అల్ హమ్స్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ث | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ج | అల్ జహ్ర్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అల్ఖల్ఖలహ్ | |
| ح | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| خ | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఅలా | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| د | అల్ జహ్ర్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అల్ఖల్ఖలహ్ | |
| ذ | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ر | అల్ జహ్ర్ | అత్తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ఇజ్లాఖ్ | అత్తక్రార్ | అల్ ఇన్హిరాఫ్ |
| ز | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అస్సఫీర్ | |
| س | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అస్సఫీర్ | |
| ش | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అత్తఫష్షీ | |
| ص | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఅలా | అల్ ఇత్బాఖ్ | అల్ ఇస్మాత్ | అస్సఫీర్ | |
| ض | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఅలా | అల్ ఇత్బాఖ్ | అల్ ఇస్మాత్ | అల్ఇస్తితాలవ్ | |
| ط | అల్ హమ్స్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఅలా | అల్ ఇత్బాఖ్ | అల్ ఇస్మాత్ | అల్ఖల్ఖలహ్ | |
| ظ | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఅలా | అల్ ఇత్బాఖ్ | అల్ ఇస్మాత్ | | |
| ع | అల్ జహ్ర్ | అత్తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| غ | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఅలా | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ف | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ ఇత్బాఖ్ | అల్ ఇజ్లాఖ్ | | |
| ق | అల్ జహ్ర్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఅలా | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అల్ఖల్ఖలహ్ | |
| ك | అల్ హమ్స్ | అష్ షద్దహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ل | అల్ జహ్ర్ | అత్తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ఇజ్లాఖ్ | అల్ ఇన్హిరాఫ్ | |
| م | అల్ జహ్ర్ | అత్తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ ఇత్బాఖ్ | అల్ఇజ్లాఖ్ | గున్నహ్ | |
| ن | అల్ జహ్ర్ | అత్తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ ఇత్బాఖ్ | అల్ఇజ్లాఖ్ | గున్నహ్ | |
| ه | అల్ హమ్స్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| و | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అల్ లీన్ | |
| ي | అల్ జహ్ర్ | అర్రఖావహ్ | అల్ ఇస్తిఫాల్ | అల్ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | అల్ లీన్ | |

## అభ్యాసాలు - 6

**1. సరిఅయిన సమాధానలను గుర్తు పెట్టండి.**

1. జహ్ర్ అక్షరాలు 10 ( )
2. اجد قط بكت పదాల్లో తెలిపినట్లు షిద్దహ్ అక్షరాలు ( )
3. ఇస్మాత్ అక్షరాలు 6 ( )
4. ض – ص – ظ – ط ఇవి ఇత్‌బాఖ్ అక్షరాలు ( )
5. ఇస్‌తిఫాల్ అక్షరాలు خص ضغط قظ పదాల్లో తెలుపబడినవి ( )
6. అక్షరాల లక్షణాలు 17 ( )

**2. క్రింది పట్టికలో తెలిపిన లక్షణాలకు ఒక్కోదానికి చొప్పున సరిఅయిన అక్షరాలతో నింపండి.**

ب - ر - و - ع - س - ض - ل - س

| اللين<br>తేలిక/మృదుత్వం | الإنحراف<br>వాలి ఉండటం | الصفير<br>ఈల శబ్దం | التفشي<br>విస్తారమైన | التكرار<br>పునరుక్తత | القلقلة<br>కంపనం | الإستطالة<br>దీర్ఘమైన |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

**3. సరిఅయిన సమాధానాన్ని గుండ్రంగా చుట్టండి.**

1. అక్షరాల స్వభావం సంఖ్య
   ఎ. 10  బి. 17  సి. 15

2. ఏడు లక్షణాలను కలిగి ఉన్న అక్షరం అది:
   ఎ. ر  బి. ج  సి. م

3. హమ్స్ (మెల్లని) అక్షరాల సంఖ్య
   ఎ. 15  బి. 10  సి. 18

**4. క్రింది లక్షణాలను వాటి సరిఅయిన స్థానాల్లో దిగువ పట్టికలో వ్రాయండి.**

| | | | |
|---|---|---|---|
| తేలికైనవి<br>اللين | మెల్లగా<br>الهمس | మృదువుగా<br>الرخاوة | ఈల శబ్దం<br>الصفير |
| తెరచి<br>الإنفتاح | కంపనం<br>القلقلة | పునరుక్తం<br>التكرار | క్లిష్ట<br>الإصمات |

| వ్యతిరేకత లేని లక్షణాలు | వ్యతిరేకత ఉన్న లక్షణాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |

### 5. వదలి పెట్టబడిన అక్షరాల లక్షణాలను ఖాళీలలో నింపండి

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ا | | అష్ షిద్దహ్ | | అల్ ఇన్ఫితాహ్ | అల్ ఇస్మాత్ | | |
| ت | | అష్ షిద్దహ్ | | | అల్ ఇస్మాత్ | | |
| ذ | అల్ జహ్ర్ | | అల్ ఇస్తిఫాల్ | అల్ ఇన్ఫితాహ్ | | | |
| ر | | అత్ తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | | అల్ ఇజ్‌లాఖ్ | | అత్తక్‌రార్ |
| ظ | అల్ జహ్ర్ | | అల్ ఇస్తిఅలా | | అల్ ఇస్మాత్ | అస్సఫీర్ | |
| ع | | అత్ తవస్సుత్ | అల్ ఇస్తిఫాల్ | అల్ ఇన్ఫితాహ్ | | | |
| ن | | అత్ తవస్సుత్ | | అల్ ఇన్ఫితాహ్ | అల్ ఇజ్‌లాఖ్ | | |
| ه | అల్ హమ్స్ | | అల్ ఇస్తిఫాల్ | | అల్ ఇస్మాత్ | | |
| ي | | అర్రఖావహ్ | | అల్ ఇన్ఫితాహ్ | | అల్ లీన్ | |

6. క్రింది సూరాలను పారాయణం చేయండి. (ప్రతి అక్షరానికి దాని లక్షణాన్ని ఇవ్వండి)

## سُورَةُ الفَلَقِ

ترتيبها ١١٣ — آياتها ٥

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

قُلْ أَعُوذُ بِرَبِّ ٱلْفَلَقِ ﴿١﴾ مِن شَرِّ مَا خَلَقَ ﴿٢﴾ وَمِن
شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ﴿٣﴾ وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِى
ٱلْعُقَدِ ﴿٤﴾ وَمِن شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ ﴿٥﴾

## سُورَةُ قُرَيْشٍ

ترتيبها ١٠٦ — آياتها ٤

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

لِإِيلَٰفِ قُرَيْشٍ ﴿١﴾ إِۦلَٰفِهِمْ رِحْلَةَ ٱلشِّتَآءِ وَٱلصَّيْفِ
﴿٢﴾ فَلْيَعْبُدُوا۟ رَبَّ هَٰذَا ٱلْبَيْتِ ﴿٣﴾ ٱلَّذِىٓ أَطْعَمَهُم
مِّن جُوعٍ وَءَامَنَهُم مِّنْ خَوْفٍۭ ﴿٤﴾

## ترتيبها ١١١ — سُورَةُ المَسَد — آياتها ٥

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

تَبَّتْ يَدَآ أَبِي لَهَبٍ وَتَبَّ ﴿١﴾ مَآ أَغْنَىٰ عَنْهُ مَالُهُۥ وَمَا
كَسَبَ ﴿٢﴾ سَيَصْلَىٰ نَارًا ذَاتَ لَهَبٍ ﴿٣﴾ وَٱمْرَأَتُهُۥ
حَمَّالَةَ ٱلْحَطَبِ ﴿٤﴾ فِي جِيدِهَا حَبْلٌ مِّن مَّسَدٍۭ ﴿٥﴾

## ترتيبها ١١٢ — سُورَةُ الإِخْلَاص — آياتها ٤

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ ﴿١﴾ ٱللَّهُ ٱلصَّمَدُ ﴿٢﴾ لَمْ يَلِدْ
وَلَمْ يُولَدْ ﴿٣﴾ وَلَمْ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدٌۢ ﴿٤﴾

## అత్ తఫ్ఖీమ్ మరియు అత్ తర్ఖీఖ్

### (భారంగా లేదా తేలికగా పలుకబడేవి)

**తఫ్ఖీమ్ التفخيم** : నాలుకను నోటి పైకప్పు వరకు ఎత్తి అక్షరానికి తఫ్ఖీమ్ లక్షణాన్ని ఇచ్చి పలకడం.

**తర్ఖీఖ్ الترقيق** : నాలుకను నోటి పైకప్పు నుంచి క్రిందికి దించి అక్షరానికి తర్ఖీఖ్ లక్షణాన్ని ఇచ్చి పలకడం.

**తఫ్ఖీమ్, తర్ఖీఖ్‌లకు సంబంధించి అరబీ అక్షరాలను మూడు తరగతులుగా విభజించవచ్చు.**

1. ఎల్లప్పుడూ తఫ్ఖీమ్‌లుగా ఉండేవి. ఇవి 7 అక్షరాలు : ( ظ ق ط غ ض ص خ )

   ఇవి ఒక పదబంధంలో ఇలా ఉన్నాయి. خص ضغط قظ

   వీటిని తఫ్ఖీమ్ ( حروف التفخيم ) అక్షరాలని అంటారు. ఉదాహరణ:

خالدين صادقين الضالين غد قا الطعام أظلم

**తఫ్ఖీమ్‌లో ఐదు శ్రేణులు గలవు.**

ఎ. మొదటి శ్రేణి: ఇది శక్తివంతమయిన శ్రేణి అని చెప్పొచ్చు. ఫత్హ గల తఫ్ఖీమ్ అక్షరం తర్వాత అలిఫ్ వచ్చినప్పుడు.
ఉదాహరణ: الظالمين

బి. రెండవ శ్రేణి: బలంలో ఇది మొదటి శ్రేణికి దగ్గరగా ఉంటుంది. తఫ్ఖీమ్ అక్షరం తలకట్టు (ఫత్హ)తో వస్తుంది.
ఉదాహరణ: الطَيبون

సి. మూడవ శ్రేణి: బలంలో ఇది రెండవ శ్రేణికి దగ్గరగా ఉంటుంది. తఫ్ఖీమ్ అక్షరం కొమ్ము (ధమ్మ)తో వస్తుంది.
ఉదాహరణ: قل

డి. నాల్గవ శ్రేణి: బలంలో ఇది మూడవ శ్రేణికి దగ్గరగా ఉంటుంది. తఫ్ఖీమ్ అక్షరం సుకూన్‌తో పాటు వస్తుంది.
ఉదాహరణ: أغنى

ఇ. అయిదవ శ్రేణి: బలంలో ఇది నాల్గవ శ్రేణికి దగ్గరగా ఉంటుంది. తఫ్ఖీమ్ అక్షరం గుడి (కస్రహ్)తో వస్తుంది.
ఉదాహరణ: شقِيا

## 2. కొన్నిసార్లు తఫ్ఖీమ్‌గా, మరికొన్ని సార్లు తర్ఖీఖ్‌గా మారే మూడు అక్షరాలున్నాయి.

( ا ، ل ، ر )

ఎ. మద్ అక్షరం ( ا ) : ఇది తనకు ముందున్న అక్షర లక్షణాన్ని బట్టి తర్ఖీఖ్ అయినా లేదా తఫ్ఖీమ్ అయినా పలుకబడుతుంది. ఉదా : الطّعام ، الضالّين

బి. ( ل ) అక్షరం: ఇది ఎల్లప్పుడూ తర్ఖీఖ్ లక్షణాన్నే కలిగి ఉంటుంది–అల్లాహ్( اللّه ) నామంతో వచ్చిన సందర్భాల్లో తప్ప, కొన్ని సందర్భాల్లో తర్ఖీఖ్‌గా కొన్ని సందర్భాల్లో తఫ్ఖీమ్‌గా పలుకబడుతుంది.

దానికి రెండు సందర్భాలున్నాయి. అల్లాహ్ పేరు ఫత్‌హ లేదా ధమ్మహ్ ముందు వచ్చినట్లైతే దాన్ని తఫ్ఖీమ్‌గా ఉచ్చరించాలి. ఉదాహరణ: قالَ اللّه   عبدُ اللّه

అల్లాహ్ అక్షరం ముందు కస్రహ్ (ఇకార చిహ్నం) వచ్చినప్పుడు దాన్ని తర్ఖీఖ్‌గా ఉచ్చరించాలి.
ఉదాహరణ: (أعوذ بِالله) (بسمِ الله)

సి. ( ر ) అక్షరం: ధమ్మహ్ (కొమ్ము)తో ( كفُرُوا ), లేదా ఫత్హ (తలకట్టు)తో వచ్చినప్పుడును ( رَمضان );
లేదా అది సుకూన్‌తో వచ్చి దాని ముందు 'ధమ్మహ్' లేదా 'ఫత్హ' వచ్చినప్పుడు 'ర' అక్షరం తఫ్ఖీమ్‌గా ఉచ్ఛరించబడుతుంది- ( القُرْآن ), ( مَرْقدنا )

' ر ' అక్షరం కస్రహ్‌తో గాని లేదా అది సుకూన్‌తో వచ్చి దాని ముందు అక్షరం కస్రహ్‌తో వచ్చినట్లైతే ' ر ' అక్షరం తర్ఖీఖ్‌గా మారుతుంది. ( كرِيم ), ( فِرعون )

( ر ) మురఖ్ఖఖహ్ ( ر ) ముఫఖ్ఖమహ్







**3. తతిమ్మా 18 అక్షరాలు ఎల్లప్పుడూ తర్ఖీఖ్‌గా ఉంటాయి.**

( الحامدون ) ( العابدون ) ( التائبون )

# అభ్యాసాలు - 7

## 1. క్రింది వాక్యాల కొరకు సరిఅయిన జవాబును ఎంపిక చేయండి.

1. ఎల్లప్పుడూ తఫ్ఖీమ్‌గా ఉండే అక్షరాలు: క్రింది పదబంధకంలో ఉన్నవి.

   يرملون - صف اذ ثنا - خص ضغط قظ

2. ఎల్లప్పుడూ తర్ఖీఖ్‌గా ఉండే అక్షరాలు- అవి:

   ( ص، ض، ط ) ( ف، ع، ت ) ( ل، ر، أ )

3. కొన్నిసార్లు తర్ఖీఖ్‌గాను, కొన్నిసార్లు తఫ్ఖీమ్‌గా ఉండే అక్షరాలు. అవి:

   ( خ، ق، ظ ) ( ا، ل، ر ) ( س، ش، ي )

## 2. క్రింది ఖాళీలను పూరించండి.

1. తఫ్ఖీమ్ అంటే ..........
2. తర్ఖీఖ్ అంటే ...........
3. సదా తఫ్ఖీమ్‌గా ఉండే అక్షరాలు ..........
4. ( ل ) అక్షరం కొన్నిసార్లు తఫ్ఖీమ్‌గా, మరికొన్ని సార్లు తర్ఖీఖ్‌గా వస్తుంది. ............ పదంలో మాత్రమే.
5. ( ا ) ముందు ................................ వచ్చినప్పుడు తఫ్ఖీమ్‌గాను, దాని ముందు ........................... వచ్చినప్పుడు తర్ఖీఖ్‌గాను మారును.
6. ( ر ) అక్షరం ............................................ వచ్చినప్పుడు తఫ్ఖీమ్‌గాను ....................
   తో వచ్చినప్పుడు తర్ఖీఖ్‌గాను మారును.

3. క్రింద తెలిపిన అక్షరాలకు సరి అయిన నిబంధనను గుర్తుపెట్టండి.

| تفخيم<br>తఫ్ఖీమ్ | ترقيق<br>తర్ఖీఖ్ | الحرف<br>అక్షరం | الكلمة<br>పదం |
|---|---|---|---|
| | | ط | قِطَاف |
| | | ر | فِرْعون |
| | | ص | فاصْبر |
| | | ر | السحرَ |
| | | ل | اللّه |
| | | ل | ذكر اللّه |
| | | ا | بالظالمين |
| | | ع | العظيم |

**4. అల్ ఇన్సాన్ సూరాలోని వాక్యాల నుంచి క్రింద తెలిపిన నిబంధనలున్న పదాలను కనుక్కోండి.**

عَيْنًا يَشْرَبُ بِهَا عِبَادُ ٱللَّهِ يُفَجِّرُونَهَا تَفْجِيرًا ۝٦ يُوفُونَ بِٱلنَّذْرِ وَيَخَافُونَ
يَوْمًا كَانَ شَرُّهُۥ مُسْتَطِيرًا ۝٧ وَيُطْعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ حُبِّهِۦ مِسْكِينًا
وَيَتِيمًا وَأَسِيرًا ۝٨

1. ل ముఫఖ్ఖమహ్ ------------------------------------------------

2. ر ముఫఖ్ఖమహ్ ------------------------------------------------

3. ر మురఖ్ఖఖహ్ ------------------------------------------------

4. ا ముఫఖ్ఖమహ్ ------------------------------------------------

5. ا మురఖ్ఖఖహ్ ------------------------------------------------

6. మొదట శ్రేణి తఫ్ఖీమ్ ------------------------------------------------

7. రెండవ శ్రేణి తఫ్ఖీమ్ ------------------------------------------------

8. మూడవ శ్రేణి తఫ్ఖీమ్ ------------------------------------------------

9. నాల్గవ శ్రేణి తఫ్ఖీమ్ ------------------------------------------------

10. శ్రేణి తఫ్ఖీమ్ ------------------------------------------------

**ఉపాధ్యాయులకు గమనిక :**
పైన తెలిపిన వాక్యాలను పారాయణం చేసి విద్యార్థులకు తఫ్ఖీమ్, తర్ఖీఖ్‌ల తర్ఫీదు ఇవ్వండి.

# ఖుర్ఆన్‌లో విరామ చిహ్నాలు

విరామం తీసుకోవటాన్ని లేదా ఆగటాన్ని 'వఖ్ఫ్' అంటారు. అయోమయ నివారణకు, అర్థంలో మార్పు రాకుండా ఉండేందుకు, ఎక్కడ ఆగాలో ఎక్కడ ఆగకూడదో తెలిపే విరామ చిహ్నాలు ఖుర్ఆన్‌లో పేర్కొనబడ్డాయి. ఇవి చాలా ముఖ్యం. క్రింద కొన్ని గుర్తులు ఇవ్వబడ్డాయి. వాటి ప్రకారం ఎక్కడ ఆగాలి, మరెక్కడ ఆగకూడదు లాంటి విషయాలు తెలుపటం జరిగింది.

| | |
|---|---|
| ۝ | ఆయత్ ముగింపు చిహ్నం.<br><br>ఉదా : (114 : 1-2)<br>قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ۝١ مَلِكِ ٱلنَّاسِ ۝٢ |
| مـ | అర్థం మారకుండా ఉండటానికి తప్పనిసరిగా ఆగాల్సిన చోటు (వఖ్ఫ్ లాజిమ్).<br><br>ఉదా : (6 : 36)<br>۞ إِنَّمَا يَسْتَجِيبُ ٱلَّذِينَ يَسْمَعُونَ ۘ وَٱلْمَوْتَىٰ يَبْعَثُهُمُ ٱللَّهُ ثُمَّ إِلَيْهِ يُرْجَعُونَ |
| ج | అనుమతించిన విరామం (వఖ్ఫ్ జాయిజ్).<br><br>ఉదా : (87 : 7)<br>إِلَّا مَا شَآءَ ٱللَّهُ ۚ إِنَّهُۥ يَعْلَمُ ٱلْجَهْرَ وَمَا يَخْفَىٰ |
| صلى | ( ص ) లేదా ( ز ) ఆగే అనుమతి ఉంది కానీ కొనసాగడం ఉత్తమం.<br><br>ఉదా : (83 : 14)<br>كَلَّا ۖ بَلْ ۜ رَانَ عَلَىٰ قُلُوبِهِم مَّا كَانُوا۟ يَكْسِبُونَ |
| قلى<br><br>ق | కొనసాగే అనుమతి ఉంది కానీ ఆగటం ఉత్తమం. ఉదా :<br><br>(64 : 11)<br>مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ إِلَّا بِإِذْنِ ٱللَّهِ ۗ وَمَن يُؤْمِنۢ بِٱللَّهِ يَهْدِ قَلْبَهُۥ |

| | | |
|---|---|---|
| لا | ఆగటం నిషిద్ధం<br>ఉదా : (57 : 8) | وَمَا لَكُمْ لَا تُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلرَّسُولُ يَدْعُوكُمْ لِتُؤْمِنُوا۟ بِرَبِّكُمْ وَقَدْ أَخَذَ مِيثَٰقَكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ |
| س | శ్వాస తెగకుండా ఓ క్షణకాలం పాటు ఆగాలి.<br>ఉదా : (75 : 27) | وَقِيلَ مَنْ رَاقٍ |
| ∴ ∴ | రెండు గుర్తుల్లో ఏదో ఒకదాని తరువాత ఆగవచ్చు. కాని రెండు గుర్తులున్న చోట కాదు.<br>ఉదా : ( 2 : 2) | ذَٰلِكَ ٱلْكِتَٰبُ لَا رَيْبَ فِيهِ هُدًى لِّلْمُتَّقِينَ |

**ఏది ఏమయినా విరామం తీసుకోవాలంటే క్రింది నిబంధనల్ని పాటించాలి.**

1. ప్రారంభ అచ్చులు: ఫత్‌హ, ధమ్మ కస్రహ్ గానీ, తన్వీన్‌తో వచ్చిన ధమ్మ, తన్వీన్‌తో వచ్చిన కస్రహ్‌లుగానీ పదం చివర్లో వచ్చినట్లయితే ఇవి తొలగించబడి, సుకూన్‌గా వ్యవహరించబడతాయి.

قُلْ يَٰٓأَيُّهَا ٱلْكَٰفِرُونَ (109 : 1) ఆగినప్పుడు الكافرونْ గా మారును.

وَإِنَّهُۥ عَلَىٰ ذَٰلِكَ لَشَهِيدٌ (100 : 7) ఆగినప్పుడు لشهيدْ గా మారును.

2. తన్వీన్ బిల్ ఫత్‌హ ( ً ) మద్ బిల్ అలిఫ్‌గా ఉచ్ఛరించబడును.

وَرَأَيْتَ ٱلنَّاسَ يَدْخُلُونَ فِى دِينِ ٱللَّهِ أَفْوَاجًا (110 : 2) ఆగినప్పుడు أفواجا గా మారును.

3. 'తా' మర్‌బూతహ్ ( ة, ـة )లో అన్ని అచ్చులు, తన్వీన్‌లు విడిచి 'తా' మర్‌బూతహ్‌ను 'హా'తో సుకూన్‌గా ఉచ్ఛరించబడును.

أُو۟لَٰٓئِكَ هُمْ خَيْرُ ٱلْبَرِيَّةِ (98 : 7) ఆగినప్పుడు البريهْ గా మారును.

**ఉపాధ్యాయులకు గమనిక :**
విద్యార్థులు విరామ సమయ చిహ్నాలను గుర్తుండంగా చుట్టాలి.

## ముస్హఫ్‌లో మరికొన్ని గుర్తులున్నాయి.

( ۩ ) ఖుర్‌ఆన్ పారాయణం సమయంలో సజ్దా చేయాల్సిన (సజ్దా తిలావత్) చిహ్నం.

ఉదా : (96 : 19) كَلَّا لَا تُطِعْهُ وَٱسْجُدْ وَٱقْتَرِب ۩

( ۞ ) (జుజ్) భాగానికి ప్రారంభంలో, 1/2 జుజ్, 1/2 హిజ్బ్, 1/4 హిజ్బ్‌ను సూచించే గుర్తు.

ఉదా :

జుజ్ (12 : 53) ۞ وَمَآ أُبَرِّئُ نَفْسِيٓۚ

(18 : 75) ۞ قَالَ أَلَمْ أَقُل لَّكَ إِنَّكَ لَن تَسْتَطِيعَ مَعِيَ صَبْرًا

హిజ్బ్ (37 : 145) ۞ فَنَبَذْنَٰهُ بِٱلْعَرَآءِ وَهُوَ سَقِيمٌ

(26 : 111) ۞ قَالُوٓاْ أَنُؤْمِنُ لَكَ وَٱتَّبَعَكَ ٱلْأَرْذَلُونَ

నిస్ఫ్ (17 : 50) ۞ قُلْ كُونُواْ حِجَارَةً أَوْ حَدِيدًا

(9 : 122) ۞ وَمَا كَانَ ٱلْمُؤْمِنُونَ لِيَنفِرُواْ كَآفَّةًۚ

రుబు (34 : 46) ۞ قُلْ إِنَّمَآ أَعِظُكُم بِوَٰحِدَةٍۖ

(33 : 51) ۞ تُرْجِي مَن تَشَآءُ مِنْهُنَّ وَتُـْٔوِيٓ إِلَيْكَ مَن تَشَآءُۖ

## అభ్యాసాలు - 8

**1. సరైన విరామ గుర్తును ఎదురుగా వ్రాయండి**

| | | |
|---|---|---|
| صلى | | ఆయత్ చివర. |
| ۝ | | వఖ్ఫ్ లాజిమ్ |
| لا | | వఖ్ఫ్ జాయిజ్ |
| قلى | | ఆగటానికి అనుమతి ఉంది కాని సాగటం ఉత్తమం. |
| ∴ ∴ | | ముందుకు సాగేందుకు  అనుమతి ఉంది, కాని ఆగటం ఉత్తమం. |
| م | | రెంటిలో ఏదో ఒక గుర్తు వద్ద ఆగాలి, కాని రెండు చోట్లా ఆగకూడదు. |
| س | | ఆగటం నిషిద్ధం |
| ج | | శ్వాస తెగకుండా  క్షణ కాలం ఆగాలి. |

**2. 'ఎ' లో ఉన్న దానిని 'బి' లో ఉన్న విరామ నిబంధనలతో ఎంపిక చేసుకోండి.**

| ఎ | | బి |
|---|---|---|
| 1. 'తా' మర్బూతహ్ | (   ) | ఒత్తు తొలగించబడుతుంది. |
| 2. తన్వీన్ బిల్ ఫత్హ | (   ) | 'హా' సాకినహ్‌గా ఉచ్ఛరించబడుతుంది |
| 3. పదానికి చివర్లో ఉన్న ఒత్తులు | (   ) | మద్ బిల్ అలిఫ్‌గా రూపాంతరం చెందుతుంది. |

**3. క్రింది ఆయతుల్లోని కొన్ని పదాలపైన లేదా ప్రక్కన కొన్ని గుర్తులున్నాయి. ఆ గుర్తులు దేన్ని సూచిస్తున్నాయి?**

1- وَإِذَا قُرِئَ عَلَيْهِمُ ٱلْقُرْءَانُ لَا يَسْجُدُونَ ۩ ﴿٢١﴾ [ 84: 21 ]

.......................................................................................................................................

2- إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّـٰلِحَـٰتِ لَهُمْ جَنَّـٰتٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَـٰرُ ۚ ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْكَبِيرُ [ 85: 11 ]

.......................................................................................................................................

3- كَلَّا ۖ بَل لَّا تُكْرِمُونَ ٱلْيَتِيمَ [ 89: 17 ]

.......................................................................................................................................

4- ذَٰلِكَ ٱلْكِتَـٰبُ لَا رَيْبَ ۛ فِيهِ ۛ هُدًى لِّلْمُتَّقِينَ [ 2 : 2 ]

.......................................................................................................................................

5- ٱلَّذِينَ تَتَوَفَّىٰهُمُ ٱلْمَلَـٰٓئِكَةُ طَيِّبِينَ ۙ يَقُولُونَ سَلَـٰمٌ عَلَيْكُمُ ٱدْخُلُوا۟ ٱلْجَنَّةَ بِمَا كُنتُمْ تَعْمَلُونَ [ 16: 32 ]

.......................................................................................................................................

6- ۞ أَفَلَا يَعْلَمُ إِذَا بُعْثِرَ مَا فِى ٱلْقُبُورِ [ 100: 9 ]

.......................................................................................................................................

7- قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ﴿١﴾ مَلِكِ ٱلنَّاسِ [ 114: 1 - 2 ]

.......................................................................................................................................

**ఉపాధ్యాయులకు గమనిక :**

విద్యార్థులు విరామ గుర్తులున్న స్థానాల్లో గుండ్రంగా చుట్టాలి.

# సూరాల ప్రారంభంలో వచ్చే ముఖత్తఆత్ అక్షరాలు

ఖుర్ఆన్‌లో 29 సూరాలు ముఖత్తఆత్ అక్షరాలతో ప్రారంభమవుతాయి. వీటిని సూరహ్ ప్రారంభ అక్షరాలంటారు.

أ ل م ح ر س ص ط ع ق ك ه ي ن

**ఆ సూరాల వివరాలు:**
అల్ బఖరహ్, ఆలి ఇమ్రాన్, అల్ ఆరాఫ్, యూనుస్, హూద్, యూసుఫ్, అర్రాద్, ఇబ్రాహీమ్, అల్ హిజ్ర్, మర్యమ్, తాహా, అష్షుఅరా, అన్ నమ్ల్, అల్ ఖసస్, అల్ అన్‌కబూత్, అర్రూమ్, లుఖ్మాన్, అస్ సజ్దహ్, యాసీన్, స్వాద్, గాఫిర్, ఫుస్సిలత్, అష్షూరా, అజ్ జుఖ్రుఫ్, అద్ దుఖాన్, అల్ జాసియహ్, అల్ అహ్ఖాఫ్, ఖాఫ్, అల్ ఖలమ్.

క్రింది వాక్యంలో దిగువన పేర్కొన్న అక్షరాలన్నీ కూర్చి ఉన్నాయి.

صله سحيرا من قطعك

| | |
|---|---|
| ص | ముస్‌హఫ్‌లో మూడుసార్లు పునరుక్తం చేయబడింది. |
| ل | పదమూడు సార్లు |
| ه | రెండు సార్లు |
| س | ఐదు సార్లు |
| ح | ఏడు సార్లు |
| ي | రెండు సార్లు |
| ر | ఆరు సార్లు |
| أ | పదమూడు సార్లు |
| م | పదిహేనడు సార్లు |
| ن | ఒకసారి |
| ق | రెండు సార్లు |
| ط | ఆరు సార్లు |
| ع | రెండు సార్లు |
| ك | ఒకసారి |

'మద్' నిబంధనల ప్రకారం క్రింది అక్షరాలు 4 భాగాలుగా విభజించబడ్డాయి.

1. మద్ (దీర్ఘం) లేకుండా : (أ)

2. మద్ తబీయీ : రెండు హరకాత్‌లు, 5 అక్షరాల్లో – ఇవి ఈ పదంలో కూర్చబడివున్నాయి. (حي طهر)

3. మద్ లాజిమ్ : ఆరు హరకాత్‌లు, 7 అక్షరాల్లో (سنقص لكم)

4. మద్ లీన్ : 2 లేదా4 లేదా 6 హరకాత్‌లు, అయితే 6 హరకాత్‌లు వాంఛనీయం. ' (ع) ' అక్షరంలో.

| ప్రారంభ అక్షరాల్లోని వివిధ మద్‌ల నిబంధనలు | | | |
|---|---|---|---|
| ( أ ) | حي طهر | سنقص لكم | ( ع ) |
| మద్ లేదు | మద్ తబీయీ<br>రెండు వత్తులు | మద్ లాజిమ్<br>ఆరు<br>హరకాత్‌లు | మద్ లీన్‌ను అనుసరించేది.<br>రెండు, నాలుగు లేక ఆరు హరకాత్‌లు. |

## ఉదాహరణలు:

| | |
|---|---|
| الٓمٓ ۝١ تِلْكَ ءَايَٰتُ ٱلْكِتَٰبِ ٱلْحَكِيمِ [31: 2-1] | الٓمٓ |
| الٓر ۚ تِلْكَ ءَايَٰتُ ٱلْكِتَٰبِ وَقُرْءَانٍ مُّبِينٍ [15: 1] | الٓر |
| الٓمٓصٓ ۝١ كِتَٰبٌ أُنزِلَ إِلَيْكَ [7: 2-1] | الٓمٓصٓ |
| الٓمٓر ۚ تِلْكَ ءَايَٰتُ ٱلْكِتَٰبِ ۗ [13: 1] | الٓمٓر |
| كٓهيعٓصٓ ۝١ ذِكْرُ رَحْمَتِ رَبِّكَ عَبْدَهُۥ زَكَرِيَّآ [19: 2-1] | كٓهيعٓصٓ |
| طه ۝١ مَآ أَنزَلْنَا عَلَيْكَ ٱلْقُرْءَانَ لِتَشْقَىٰٓ [20: 2-1] | طه |
| طسٓمٓ ۝١ تِلْكَ ءَايَٰتُ ٱلْكِتَٰبِ ٱلْمُبِينِ [26: 2-1] | طسٓمٓ |
| طسٓ ۚ تِلْكَ ءَايَٰتُ ٱلْقُرْءَانِ وَكِتَابٍ مُّبِينٍ [27: 1] | طسٓ |
| يسٓ ۝١ وَٱلْقُرْءَانِ ٱلْحَكِيمِ [36: 2-1] | يسٓ |
| صٓ ۚ وَٱلْقُرْءَانِ ذِى ٱلذِّكْرِ [38: 1] | صٓ |
| حمٓ ۝١ تَنزِيلٌ مِّنَ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ [41: 2-1] | حمٓ |
| قٓ ۚ وَٱلْقُرْءَانِ ٱلْمَجِيدِ [50: 1] | قٓ |

## అభ్యాసాలు - 9

**1. సరిఅయిన సూరహ్ ప్రారంభ అక్షరాలతో ఖాళీలను నింపండి.**

1. మద్ లేనిది ....................................................................

2. మద్ తబీయీ: రెండు హరకాత్‌లు, అయిదు అక్షరాల్లో. ఇవి ఈ పదాలలో కూడివున్నది ..................................................................

3. మద్ లాజిమ్ : ఆరు హరకాత్‌లు. ఏడు అక్షరాల్లో. ...........................................

4. మద్ లీన్ : రెండు, నాలుగు లేదా ఆరు హరకాత్‌లు. అయితే ఆరు హరకాత్‌లు ఉత్తమం ఒక అక్షరంలో....................................................................


**2. ప్రారంభ అక్షరాలకు మద్ నిబంధనలతో క్రింది పట్టికను పూరించండి.**

| సూరాల ప్రారంభ అక్షరాలకు సంబంధించిన మద్ నిబంధనలు | | | |
|---|---|---|---|
| ( أ ) | حي طهر | سنقص لكم | ( ع) |
| .................................. | .................................. | .................................. | .................................. |
| .................................. | .................................. | .................................. | .................................. |

# జవాబులు :

# అభ్యాసాలు - 1


1.




2. బి, సి, ఎ
3. 5, 17

## అభ్యాసాలు - 2


1.





2. √, √, X , X , √, √

## అభ్యాసాలు 3


1.




ب




ف



و



م




ا و ي

2. ఎ. ఎందుకంటే తౌహీద్ అక్షరాల్లోని ఏదీ పెదాల ద్వారా పలుకబడదు.
   బి. కవితలోని పదాల అక్షరాల్లో ఏదీ పెదాల ద్వారా పలుకబడదు.

## అభ్యాసాలు 4


1- X , √ , √ , X

2. అల్ ఖైషూమ్ →



## అభ్యాసాలు 5

1.




2. ఎందుకంటే ఈ కవితలోని పదంలోని అక్షరాలు నాలుక ద్వారా పలకబడవు.

3. ఆరెంజ్ (నారింజ రంగు) ج ش ي

   బ్రౌన్ (గోధుమ రంగు) ض ل

   పింక్ (గులాబి రంగు) ظ ث ذ

   బ్లూ (నీలి రంగు) ب م و ف

   గ్రీన్ (ఆకు పచ్చ) أ ه ع ح غ خ

## అభ్యాసాలు 6

1. X , √ , X , √ , X , √

2.

| الإستطالة<br>దీర్ఘమైన | القلقلة<br>కంపనం | التكرار<br>పునరుక్తం | التفشي<br>విస్తారమైన | الصفير<br>ఈల | الإنحراف<br>వాలి ఉండుట | اللين<br>మృదువైన |
|---|---|---|---|---|---|---|
| ض | ب | ر | ش | س | ل | و |

3. బి, ఎ, బి

4.

| వ్యతిరేకతలేని లక్షణాలు | | వ్యతిరేకత ఉన్న లక్షణాలు | |
|---|---|---|---|
| ఈల శబ్దం | الصفير | మృదువుగా | الرخاوة |
| పునరుక్తాలు | التكرار | మెల్లగా | الهمس |
| కంపనం | القلقلة | తెరచి | الإنفتاح |
| మృదువైన | اللين | క్లిష్ట | الإصمات |

5.
- أ – అల్ జహ్ర్ అల్ ఇస్తిఫాల్
- ت – అల్ జహ్ర్ అల్ ఇస్తిఫాల్ అల్ ఇన్ఫితాహ్
- ذ – అర్రఖావహ్ అల్ ఇస్మాత్ అల్ ఇన్హిరాఫ్
- ر – అల్ జహ్ర్ అల్ ఇన్ఫితాహ్ అల్ ఇన్హిరాఫ్
- ظ – అర్రఖావహ్ అల్ ఇస్మాత్
- ع – అల్ జహ్ర్ అల్ ఇస్మాత్
- ن – అల్ జహ్ర్ అల్ ఇస్తిఫాల్ అల్ గున్నహ్
- هـ – అర్రఖావహ్ అల్ ఇన్ఫితాహ్
- ي – అల్ జహ్ర్ అల్ ఇస్తిఫాల్ అల్ ఇస్మాత్

## అభ్యాసాలు - 7

**1.** 1. خص ضغط قظ

2. (ف ، ع ، ت)

3. (ا ، ر ، ل)

**2.** 1. **తఫ్ఖీమ్ :** నాలుకను నోటి పైకప్పు వరకు ఎత్తి అక్షరాన్ని తఫ్ఖీమ్ లక్షణాన్ని ఇచ్చి పలకడం.

2. **తర్ఖీఖ్ :** నాలుకను నోటి పైకప్పు నుంచి క్రిందికి దించి అక్షరాన్ని తర్ఖీఖ్ లక్షణాన్ని ఇచ్చి పలకడం.

3. خص ضغط قظ

4. الله

5. తఫ్ఖీమ్ అక్షరం, తర్ఖీఖ్ అక్షరం

6. పత్హ, దమ్మ, కస్రహ్

**3.** తఫ్ఖీమ్, తర్ఖీఖ్, తఫ్ఖీమ్, తఫ్ఖీమ్ తఫ్ఖీమ్, తర్ఖీఖ్, తఫ్ఖీమ్, తర్ఖీఖ్

**4.**

1. عباد اللّٰه
2. يشرب
3. بالنذر
4. يخافون
5. كان
6. يخافون
7. الطعام
8. يفجرونها،شره
9. يطعمون
10. مستطيرا

# అభ్యాసాలు - 8

1.

| | | |
|---|---|---|
| صلى | ۝ | ఆయత్ చివర. మీరు ఇక్కడ ఆగవచ్చు. |
| ۝ | مـ | వఖ్ఫ్ లాజిమ్ |
| لا | ج | వఖ్ఫ్ జాయిజ్ |
| قلى | صلى | ఆగే అనుమతి ఉంది కానీ, కొనసాగించడం ఉత్తమం. |
| ⁂ ⁂ | قلى | కొనసాగవచ్చు కానీ, ఆగటం అభిలషణీయం. |
| مـ | ⁂ ⁂ | రెంటిలో ఏదో ఒక గుర్తు వద్ద ఆగాలి, కాని రెండు చోట్లా ఆగకూడదు. |
| س | لا | ఆగటం నిషిద్ధం. |
| ج | س | శ్వాసను తెగ్గొట్టకుండా కొంచెం సేపు ఆగాలి. |

2. 3, 1, 2

3. 1. సజ్దా చేయవలసిన స్థానం. 2. వఖ్ఫ్ జాయిజ్ 3. కొనసాగే అనుమతి ఉంది కాని, ఆగటం అభిలషణీయం. 4. ఏదో ఒక గుర్తు ఉన్న చోట ఆగాలి కాని రెండు గుర్తులున్న చోట ఆగరాదు. 5. ఆగటం నిషిద్ధం. 6. జుజ్ ప్రారంభ చిహ్నం. 7. ఆయత్ ముగింపును తెలిపే చిహ్నం.


## అభ్యాసాలు - 9


1.
   1. أ
   2. حي طهر
   3. سنقص لكم
   4. ع


2.


| (أ) | حي طهر | سنقص لكم | ( ع) |
|---|---|---|---|
| మద్ కాదు | మద్ తబీయీ | మద్ లాజిమ్<br>6 హరకాత్‌లు | మద్ లీన్<br>అనుసరిస్తుంది. 2, 4 లేదా<br>6 హరకాత్‌లు |

# MORE OTHERS





IPB Islam Presentation Bookshop مكتبة
دار التعريف بالإسلام

مكتبة وقفية ريعها لجمعية النجاة الخيرية



+965 24713873 +965 97551007
ipbbookshop ipbbookshop
ipbbookshop@gmail.com